# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :51 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: ఆదివారం 14-04-2024 | పేజీలు:4 వెల: 2.00


## 15 ఏళ్ల యువకుడికి అరుదైన సమస్య.. శస్త్రచికిత్సతో సరిచేసిన అమోర్ వైద్యులు

హైదరాబాద్‌కు చెందిన అమోర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అండ్ అమోర్ కేన్సర్ వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేశారు. కుడివైపు ఎదభాగం లోపలకు నొక్కుకుపోయిన భాధపడుతున్న ఓ యువకుడికి 9 గంటలపాటు కష్టపడి విజయవంతగా శస్త్రచికిత్స చేశారు. %వివరాల్లోకెళితే.. పురుషులు అందరికీ ఎద భాగం సమతలంగా ఉంటుందన విషయం తెలిసిందే. కానీ 15 ఏళ్ల ఓ యువకుడికి పుట్టుకతోనే ఒక అవకరం ఏర్పడింది. కుడివైపు ఎద భాగం బాగా లోతుకు నొక్కుకుపోయినట్లు ఉంది. దీనివల్ల అటువైపు ఉండే ఊపిరితిత్తులు కూడా లోపలకు నొక్కుకుపోయి, అతడికి సరిగా ఊపిరి అందేది కాదు. కొంతదూరం నడిచినా విపరీతమైన ఆయాసం వచ్చేది. దీంతో అతడు బాగా ఇబ్బంది పడేవాడు. పలు ఆస్పత్రులకు తిరిగినా ఇందులోని సంక్లిష్టత కారణంగా ఎవరూ కేసు తీసుకోవడానికి ఇష్టపడలేదు. చివరకు నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన అమోర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అండ్ అమోర్ కేన్సర్ సెంటర్‌కు ఆ యువకుడు వచ్చాడు. అతడిని నిశితంగా పరీక్షించి, శస్త్రచికిత్స చేసిన ఆస్పత్రి ఎండీ డాక్టర్ కిశోర్ బి. రెడ్డి ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల్లో తడుస్తున్న ధాన్యం




నిజామాబాద్: నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వర్షం కురుస్తున్నది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తున్నాయి. ఉదయం నుంచి జిల్లా అంతటా వర్షం పడుతున్నది. అయితే అకాల వర్షాల వర్షంతో అన్నదాతలు కన్నీరుమున్నీరవుతున్నారు. వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటకు నష్టం కలిగిందని వాపోతున్నారు. బాన్సువాడ, బీర్కూరు మండల కేంద్రంలోని మార్కెట్‌లో రైతులు పంటను ఆరబెట్టగా వర్షానికి పూర్తిగా తడిసిపోయింది.%అకాల వర్షాలతో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిముద్దయింది. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఆందోళ చెందుకున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతలను ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో కూడా శనివారం ఉదయం వర్షం కురిసింది.

## బోగస్ ఓట్ల ఆరోపణపై స్పందించిన ఓవైసీ



హైదరాబాద్: హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో ఆరు లక్షల బోగస్ ఓట్లు ఉన్నట్లు బీజేపీ అభ్యర్థి కే మాధవీ లత ఆరోపించారు. ఆ ఆరోపణలను ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. ఓటరు జాబితా గురించి ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అందులో తన పాత్ర ఏమీ లేదన్నారు. ఓటరు జాబితాలో కొత్త పేర్లను జోడించడం, తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం లాంటివన్నీ ప్రతి ఏడాది ఎన్నికల సంఘం చూసుకుంటుందన్నారు. ఈసీకి తానేమీ హెడ్‌ను కాదు అని ఓవైసీ అన్నారు. బోగస్ ఓట్లతో ఓవైసీ గెలుస్తారని మాధవీ లత కామెంట్ చేసిన నేపథ్యంలో ఓవైసీ స్పందించారు. బోగస్ ఓట్లు అంటే అది ఎన్నికల సంఘాన్ని అవమానించడమే అవుతుందని అన్నారు. ఇలా మాట్లాడి హైదరాబాదీ ఓటర్లను అవమానిస్తున్నారని, ఇక్కడ దళిత, వెనుకబడి, మైనార్టీ ముస్లింలు, క్రిస్టియన్ ఓటర్లు ఉన్నారని, అందరి ఓట్లతోనే ఎంఐఎం విజయం సాధిస్తోందన్నారు.

## గచ్చిబౌలిలో గంజాయి సీజ్.. యువకుడు అరెస్టు



హైదరాబాద్: హైదరాబాద్‌లో మరోసారి గంజాయి పట్టుబడింది. గచ్చిబౌలిలోని ఏపీహెచ్‌బీ కాలనీలో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన గంజాయిని మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు సీజ్‌చేశారు. గంజాయి అమ్ముతున్న యువకుడిని అరెస్టు చేశారు. అతని నుంచి 250 గ్రాముల మత్తుమందు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి అమ్మకానికి సిద్ధం చేశాడని చెప్పారు. నిందితుడిని బసవ రాజప్ప ప్రమోద్‌గా గుర్తించారు. గంజాయిని దూల్‌పేట నుంచి సేకరించాడని, దానిని చిన్న ప్యాకెట్లుగా చేసి కూలీలకు విక్రయిస్తున్నాడని చెప్పారు. మరో ఘటనలో గచ్చిబౌలిలోని ఓయో లాడ్జ్‌లో గ్యాంబ్లింగ్ ఆడుతున్న ముగురిని పోలీసులు అరెస్టు చేశారు. రాజరాజేశ్వర కాలనీలో ఉన్న సిల్వర్ కీ ఓయో లాడ్జ్‌లో గ్యాంబ్లింగ్ నిర్వహిస్తున్నారనే సమాచారంతో దాడిచేశారు. పేకాట ఆడుతున్న ముగ్గురిని పట్టుకున్నారు. వారి నుంచి రూ. 1.52 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడు బస్వరాజ్ తప్పించుకున్నాడని పోలీసులు చెప్పారు.

## బీజేపీ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్‌కు ముహూర్తం ఖరారు..!



దేశంలో లోక్‌సభ ఎన్నికల హడావుడి ఊపందుకుంది. ప్రధాన పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు రకరకాల హామీలు ఇస్తున్నాయి. ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా రోడ్‌షోలు, సభలు నిర్వహిస్తున్నారు. ఈ పదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఇక ఇప్పుడు కమలం పార్టీ లోక్‌సభ ఎన్నికలకు మేనిఫెస్టో రిలీజ్ చేసేందుకు సిద్ధమైంది. ఇందుకు ముహూర్తం కూడా ఖరారు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఆదివారం అంటే ఏప్రిల్ 14వ తేదీన 'సంకల్ప్ పత్ర రుతో మేనిఫెస్టో విడుదల చేయనున్నట్లు సదరు వర్గాలు తాజాగా వెల్లడించాయి. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఇప్పటికే లోక్‌సభ ఎన్నికలకు 'న్యాయ పత్ర' పేరుతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. దీనికి ధీటుగా బీజేపీ రేపు మేనిఫెస్టోను విడుదల చేయనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితర బీజేపీ పెద్దలు ఈ సంకల్ప పత్రాన్ని రిలీజ్ చేయనున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి.

## ఉగ్రవాదులకు రూల్స్ లేవు.. అలాగే మన స్పందనకు కూడా: మంత్రి జైశంకర్



పుణె: భారత విదేశాంగ విధానంలో 2014 నుంచి మార్పు వచ్చిందని, ఆ రీతిలోనే ఉగ్రవాద( అంశాన్ని డీల్ చేసినట్లు కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. వై భారత్ మ్యాటర్స్.. ఆపర్చునిటీ ఫర్ యూత్ అండ్ పార్టిసిపేషన్ ఇన్ గ్లోబల్ సినారియో అన్న టాపిక్‌పై పుణెలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏ దేశంతో సంబంధాలను నెలకొల్పడం కష్టంగా ఉంటుందని మంత్రి ఓ ప్రశ్న వేశారు. దానికి ఆయన సమాధానం ఇస్తూ పాకిస్థాన్ అని అన్నారు. పొరుగు దేశంతో ఉన్న సంబంధాలకు మనమే కారణమని ఆయన పేర్కొన్నారు. 1947లో కాశ్మీర్‌ను పాక్ ఆక్రమించిందని, దానికి భారతీయ ఆర్మీ కౌంటర్ ఇచ్చిందని, ఆ తర్వాత దేశం ఏర్పడిందన్నారు. పాకిస్థాన్ వాడుతున్న ఉగ్రవాదం గురించి ఐక్యరాజ్యసమితిలో తొలి రోజుల్లో చెప్పలేదన్నారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదన్నారు. విదేశాంగ విధానంలో మార్పు గురించి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. 50 శాతం యధావిధిగా ఉందని, మరో 50 శాతం మారినట్లు ఆయన చెప్పారు. ఉగ్రవాదం విషయంలో మార్పు చెందినట్లు ఆయన తెలిపారు. ఒకవేళ ముంబై అటాక్ లాంటి ఘటన ఇప్పుడు జరిగితే, ఒకవేళ ఆ ఘటనకు స్పందించకుంటే, అప్పుడు జరగబోయే దాడులను ఎవరు నియంత్రిస్తారని మంత్రి జైశంకర్ అన్నారు. బోర్డర్ బయట ఉన్నామని ఉగ్రవాదులు అనుకోరాదు అని, మమ్మల్ని ఎవరూ టచ్ చేయలేరన్న ఆలోచన తగదు అని, ఉగ్రవాదులు ఎటువంటి రూల్స్ లేకుండా వ్యవహరిస్తుంటారు కాబట్టి.. వాళ్లకు సమాధానం ఇవ్వాలంటే మనం కూడా రూల్స్ పాటించాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.

## జైల్లో కేజ్రీవాల్‌ను వేధిస్తున్నారు : ఆప్ ఎంపీ సంజయ్ సింగ్




తీహార్ జైల్లో ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌ను వేధిస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వం సూచనల ఆధారంగా కేజ్రీవాల్‌కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. శనివారం ఉదయం ఢిల్లీలో సంజయ్ సింగ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి మాట్లాడారు. %జైలు మాన్యువల్ ప్రకారం.. ములాఖత్‌కు వచ్చిన వారిని జైల్లో ఉన్న వ్యక్తి ముఖాముఖి కలుసుకునేందుకు తీహార్ జైలు పరిపాలనా యంత్రాంగం అనుమతి ఇచ్చిందని, కానీ కేజ్రీవాల్ విషయంలో మాత్రం అందుకు విరుద్ధంగా నడుచుకుంటున్నారని సంజయ్ సింగ్ ఆరోపించారు. అర్వింద్ కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ తన భర్తను ముఖాముఖి కలవాలని దరఖాస్తు పెట్టకుంటే జైలు అధికారులు అనుమతించలేదని, కిటికీ గుండా మాట్లాడుకోవాలని సూచించారని ఆయన తెలిపారు.
కరుడుగట్టిన నేరగాళ్లకు కూడా వాళ్లను కలిసేందుకు వచ్చిన వారితో ముఖాముఖి మాట్లాడేందుకు అనుమతిస్తారని, కేజ్రీవాల్ విషయంలో ఎందుకు అనుమతించరని సంజయ్‌సింగ్ ప్రశ్నించారు. కేజ్రీవాల్‌ను మానసికంగా కుంగదీయాలనేది కేంద్ర ప్రభుత్వం కుట్ర అని ఆయన ఆరోపించారు. అర్వింద్ కేజ్రీవాల్ నుంచి హక్కులను లాగేసుకోవద్దని తాను ప్రధాని మోదీని, కేంద్ర హోంమంత్రి అమిత్ షాని అభ్యర్థిస్తున్నానని సంజయ్ సింగ్ అన్నారు.

## ఫేక్ ఐడీలు, నగదు చెల్లింపులతో పోలీసుల కన్నుగప్పిన నిందితులు..

బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ బ్లాస్ట్ కేసులో నిందితులైన అబ్దుల్ మతీన్ అహ్మద్ తాహా ముస్సావిర్ హుస్సేన్ షాజిబ్ లు.. గురువారం సాయంత్రం నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారుల చేతికి చిక్కేవరకు వేర్వేరు రాష్ట్రాల్లో పలు మకాంలు మారుస్తూ తప్పించుకుతిరిగారు. ఈ విషయాన్ని ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు. ఆ మేరకు కోల్‌కతాలోని ఇక్బాల్‌పూర్ ఏరియాలోగల డ్రీమ్ గెస్ట్ హౌస్‌లో నిందితులిద్దరూ రూమ్ బుక్ చేసుకుంటున్న దృశ్యాలు కింది వీడియోలో ఉన్నాయి. %కేసు దర్యాప్తులో భాగంగా వారికి లభ్యమైన సీసీ టీవీ ఫుటేజ్‌ను ఎన్ఐఏ అధికారులు బయటపెట్టారు. డ్రీమ్ గెస్ట్‌హౌస్‌లో నిందితులు మార్చి 25 నుంచి 28వ తేదీ వరకు మకాం వేసినట్లు తెలిపారు. అనంతరం అక్కడి నుంచి మిడ్నాపూర్‌కు వెళ్లారు. డ్రీమ్ గెస్ట్‌హౌస్‌కు రాకముందు కూడా వివిధ ప్రాంతాల్లో మకాంలు మారుస్తూ చివరికి బెంగాల్‌కు చేరుకున్నారు. ఎక్కడి మకాం మార్చినా పోలీసులకు చిక్కకూడదనే ఉద్దేశంతో కార్డులు వినియోగించలేదు.

అన్ని చోట్లా నగదు రూపంలో మాత్రమే చెల్లింపులు చేశారు.రామేశ్వరం కేఫ్ బ్లాస్ట్ మార్చి 1 జరుగగా, మార్చి 3న ఎన్ఐఏ ఈ కేసును టేకప్ చేసింది. మార్చి 3 నుంచి కర్ణాటక, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని మొత్తం 18 లొకేషన్‌లలో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. చివరికి పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాకు 180 కిలోమీటర్ల దూరంలోని చిన్న పట్టణం కంతిలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితులిద్దికీ వైద్య పరీక్షలు చేయించి కోర్టులో హాజరుపర్చగా.. కోర్టు మూడు రోజుల ట్రాన్సిట్ రిమాండ్ విధించింది. కాగా రామేశ్వరం కేఫ్ బ్లాస్ట్ ఘటనలో 10 మందికి గాయాలయ్యాయి.

## కడియం శ్రీహరిపై మందకృష్ణ మాదిగ మరోసారి ఫైర్..

## ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్



వరంగల్ : స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మరోసారి మండిపడ్డారు. మాటిమాటికి విలువల గురించి మాట్లాడే కడియం శ్రీహరిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. శ్రీహరికి విలువలు ఉంటే, విలువలతో కూడిన రాజకీయాలు చేయదలచుకుంటే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఏ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలిచావో ఆ పదవికి ముందు రాజీనామా చేయాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. ఆ తర్వాతనే విలువల గురించి మాట్లాడాలని కడియం శ్రీహరికి మందకృష్ణ సూచించారు..%వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు ఓటేయొద్దని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 70 లక్షలకు పైగా ఉన్న మాదిగలకు ఒక్క లోక్‌సభ సీటు కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఈ నెల 16 వరకు వేచి చూస్తామని, ఆతర్వాత 'గోబ్యాక్ కాంగ్రెస్' నినాదం ఎత్తుకుంటామని స్పష్టం చేశారు. ఆ పార్టీపై రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని, తమతో బీసీ, మైనార్టీలు కూడా కలిసి రావాలని కోరారు. వర్గీకరణకు మద్దతు ఇవ్వని కాంగ్రెస్.. మాదిగలకు ఏదో చేస్తుందన్న నమ్మకం లేదని, పార్లమెంట్‌లో తమ గళాన్ని వినిపించేందుకు ఒక్క ఎంపీకి అవకాశం ఇవ్వనప్పుడు ఆ పార్టీకి ఎందుకు ఓట్లేయాలని ప్రశ్నించారు.


## రేవంత్‌కు ధన సేకరణ మీద ఉన్నంత ధ్యాస..

## ధాన్యం సేకరణ మీద లేదు : మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన సేకరణ మీద ఉన్నంత ధ్యాస.. ధాన్యం సేకరణ మీద లేదు అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శించారు. రూ. 1450 కోట్ల వడ్ల కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. %ఐఎన్‌సీ అంటే ఇండియన్ నేషనల్ కరప్షన్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డిది స్కీమ్‌ల పాలన కాదు అని స్కామ్‌ల పాలన అని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ 7,429 కొనుగోలు కేంద్రాలు పెడితే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి 5 వేల దాకా మాత్రమే పెట్టారు. దీంతో రైతులు ఆగమై పోతున్నారు. ధన సేకరణ మీద పెట్టిన దృష్టి ధాన్యం సేకరణ మీద కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టడం లేదు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ. ఫాదర్ ఆఫ్ ద కరప్షన్ పార్టీ ఏదంటే అది కాంగ్రెస్ పార్టీనే అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి 420 స్కీములు డిసెంబర్ 9 కే ఇస్తామని చెప్పి డైవర్ట్ చేస్తున్నాడు. ఇప్పుడు ఇంకో 25 పథకాలు ఇస్తామని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు మరిచిపోయేలా రేవంత్ చేష్టలు ఉన్నాయి. రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి పేరిట ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో 1450 కోట్ల వడ్ల కుంభకోణం జరిగింది. 35 లక్షల మెట్రిక్ టన్నులు అమ్ముకున్నారు. రూ. 2183 మద్దతు ధర ఉంటే రూ. 1900 కే అమ్మారు. ఎమ్మెస్పీ కంటే తక్కువ ధరకు అమ్మారు. ఈ గ్లోబల్ టెండర్లు ఆంధ్రవాళ్లకు వచ్చినయి. ఈ గ్లోబల్ టెండర్లలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల వాటా ఎంతో చెప్పాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ వడ్ల స్కామ్ మీద సీబీఐ, ఈడీ సుమోటోగా కేసు నమోదు చేసి ఎంక్వయిరీ వేయాలన్నారు జీవన్ రెడ్డి. దీని మీద మేం కూడా సీబీఐ ,ఈడీకి లెటర్ రాస్తామన్నారు. బీజేపీ కూడా దీని మీద నోరు మెదపడం లేదు బీజేపీ వాళ్ళ వాటా కూడా ఎంతో చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి ఊరిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వడ్లు కొన్నాం. కానీ రేవంత్ రెడ్డి రౌడీయిజం చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో, దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోంది. హస్తం అంటే అవినీతి నేస్తం అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.



## ముందు మీ చరిత్ర చూసుకోండి.. మోదీకి ఖర్గే స్ట్రాంగ్ కౌంటర్



దేశంలో లోక్‌సభ ఎన్నికల పచారం వేడెక్కుతోంది. నేతలు ఓటర్లను ఆకర్షించేందుకు రకరకాల హామీలను ఇస్తున్నారు. ఈ క్రమంలోనే ఒకరిపై మరొకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఇటీవలే కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో ( ను ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.
%'అది ముస్లిం లీగ్ మేనిఫెస్టో' మాదిరిగానే ఉందని వ్యాఖ్యానించారు. బుజ్జగింపు రాజకీయాల కోసమే దాన్ని రూపొందించినట్లుగా కనిపించిందంటూ విమర్శలు చేశారు. మోదీ వ్యాఖ్యలపై తాజాగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విరుచుకుపడ్డారు. మోదీ మతం పేరుతో దేశాన్ని విభజించడానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమపై వ్యాఖ్యలు చేసేముందు.. వారి చరిత్ర ఏంటో తెలుసుకోవాలని దుయ్యబట్టారు. 'వాళ్లు (బీజేపీ) ముందుగా వారి చరిత్ర చూసుకోవాలి. వారి సిద్ధాంతకర్త బెంగాల్‌లో ముస్లిం లీగ్‌తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మతం పేరుతో వాళ్లే దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రధాని మోదీ మనస్సులో కేవలం హిందూ-ముస్లిం మాత్రమే ఉంది. మతం పేరుతో దేశాన్ని విభజించడం, సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికి వాళ్లు ప్రయత్నిస్తున్నారు. మా కాంగ్రెస్ మేనిఫెస్టోని వాళ్లు సరిగ్గా చదవలేదు. మేము యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పాం. మహిళలకు సంవత్సరానికి రూ.1 లక్ష ఇస్తామని హామీ ఇచ్చాం. రైతులకు కనీస మద్దతు ధర ( గ్యారెంటీ.. ఇవన్నీ ముస్లిం లీగ్‌లో భాగమా..?' అని ఖర్గే ప్రశ్నించారు.

## సంపాదకీయం

ఆదివారం 14-04-2024

# ప్రజల మద్దతు కోల్పోకుండా చూసుకోవాలి !

రాజకీయ పార్టీ బలంగా ఉండాలంటే..ప్రజల్లో ఆదరణ ఉండాలి. ప్రజలకు నమ్మకం కలిగేలా పనులు చేస్తుండాలి. అలా ఉండటానికి నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలపై పోరాడాలి. అధికారంలో ఉంటే వారికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం.. అధికారం కోల్పోతే నిరంతరం ప్రజల వద్ద ఉండడం అవసరం. అధికారంలో ఉన్నప్పుడు అంతా మంచే చేశామని చెప్పుకుంటే ప్రజలు నమ్మరు. అందుకు కల్లముందు పనులు కనపడాలి. మసిపూసి మారేడుకాయ చేస్తే నమ్మరని గుర్తించాలి. తెలంగాణ ఎపిల్లో బిఆర్ఎస్, వైకాపాలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఈ రెండు పార్టీలు ప్రజసంక్షేమంతో పాటు అభివృద్ది పనులు చేసినా, అహంకారమనే అధికారంతో సాగడం వల్ల కెసిఆర్ దెబ్బతిన్నారు. ఇంతకాలం ప్రజలకు దూరంగా ఉన్నారు. అందుకే తెలంగాణలో సర్వం తానే అని భ్రమించి,ప్రజలను పట్టించుకోక పోవడం వల్ల కెసిఆర్ దెబ్బతిన్నారు. చింతచచ్చినా పులుపు చావదన్న రీతిలో ఇప్పుడు నానా తంటాలు పడుతున్నారు. కాంగ్రెస్‌ను తిడుతూ ప్రజల్లో మరింత పలుచన అవుతున్నారు. కరువుకు కారణం కాంగ్రెస్ అంటూ అబద్దాల ప్రచారం చేస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని కూడా గమనించడం లేదు. ఇదంతా గమనిస్తే ప్రజలు పర్మినెంట్ గా ఒక రాజకీయ పార్టీని అంటిపెట్టుకుని ఉండడం లేదు. కులం అండగా ఉందని అనుకున్నా ఉండడం లేదు. తమ రాజకీయ ప్రయోజనాలు నెరవేరుతాయా లేదా అని చూస్తున్నారు. ఓటు బ్యాంక్ అని చెప్పు కోవడానికి ప్రజలు ఎవరు కూడా సిద్దంగా లేరు. పార్టీకి నిజాయితీగా ఓట్లు వేసే ఓటర్లు ఎంత ఎక్కువ మంది ఉంటే.. అంతగా పార్టీ బలంగా ఉంటుంది. ఈ విషయంలో కొన్ని పార్టీలు అలా బలంగా ఉన్నాయి. ఓటు బ్యాంక్ బలంగా ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కడతారు. వారు ప్రభావితం చేయగలుగుతారు. ఈ ఓటు బ్యాంక్‌ను రాజకీయ పార్టీలు వివిధ పద్దతుల్లో అభివృద్ది చేసుకుంటూ ఉంటాయి. ప్రధానంగా కులం, మతం, ప్రాంతం , భావోద్వేగ అంశాల ఆధారంగా సృష్టించుకుంటాయి. ప్రస్తుతం అత్యధిక పార్టీల ఓటు బ్యాంక్ కులమే కావడం గమనించవచ్చు. అలాగే ప్రతి పార్టీ మైనార్టీ ఓట్లు గంపగుత్తగా సంపాదించాలని అన్ని పార్టీలు ఆశిస్తుంటాయి. అందుకే వారి ఓట్ల కోసం నానా తంటాలు పడుతుంటారు. ప్రస్తుతం దేశంలో రాజకీయ పార్టీలు బలంగా ఉన్నాయంటే.. కులాలు, వర్గాలు, సెంటిమెంట్లతోనే అని చెప్పాలి. తెలుగుదేశం పార్టీకి కమ్మ, బీసీ వర్గాలు అండగా ఉంటూ వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ముస్లిం, దళితులు, రెడ్డి వర్గం వారు సపోర్టు చేస్తున్నారు. ఏపీలో వైసీపీకి రెడ్డి, ముస్లిం, దళిత వర్గాల మద్దతు ఉంది. ఏపీలో జనసేన పార్టీ కీలకంగా మారిందంటే దానికి కారణం కాపు వర్గం మద్దతు ఉండబట్టే. ఆరుశాతం ఓట్లు ఆ పార్టీకి ఉన్నాయి. అదే ఆ పార్టీ ఓటు బ్యాంక్. అందుకే విలువ వచ్చింది. కేసీఆర్ కు ఈ ఓటు బ్యాంక్ రాజకీయాల సంగతి తెలియనిదేం కాదు. అందుకే ఆయన రాజకీయ పార్టీ పెట్టినప్పుడు సెంటిమెంట్‌ను బలంగా నమ్మారు. కులబలం చూసుకుంటే పరిమితంగా ఉంటామని.. తెలిసినా అధికారం దక్కగానే వారినే తన చుట్టూ చేర్చుకున్నారు. ప్రాంతీ భావనలతో పాటు సెంటిమెంట్ బలం కారణంగా ఏకపక్ష విజయాలు సాధిస్తూ వచ్చారు. ఇలా రెండుసార్లు గెలిచాక ప్రజలంతా ఓటు బ్యాంక్ అయ్యారని అనుకున్నారు. ఎన్నికల్లో ఆయన గెలిచిన ప్రతీ సారి తెలంగాణ సెంటిమెంటే పనిచేసింది. తెలంగాణ అంటే బీఆర్ఎస్ అన్నట్లుగా రాజకీయం సాగింది. అభ్యర్థి ఎవరన్నది చూసుకోలేదు.. కారు గుర్తు ఉంటే చాలు ఓటేశారు. అంటే బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ .. తెలంగాణ సెంటిమెంట్ గుండె నిండా నింపుకున్నవారే. వారిలో సెంటిమెంట్ పెంచేందుకు కేసీఆర్ చేయగలిగినదంతా చేశారు. అయితే అదొక్కటే ఎప్పుడూ పనిచేయదని గుర్తించలేక పోయారు. కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్ ఉన్న ప్రజలను ఓటు బ్యాంక్‌గా మార్చుకుని అనుకున్న విజయాలు సాధించారు. కానీ కులం, మతం లాగా.. ఈ తెలంగాణ సెంటిమెంట్ శాశ్వతం కాదు. అక్కడే కేసీఆర్ రాజకీయంగా తప్పటడుగు వేశారు. తెలంగాణ సాధనే లక్ష్యం అనుకున్న తర్వాత.. లక్ష్యం చేదించిన తర్వాత ఇక సెంటిమెంట్ ఉంటుందనుకోవడం అత్యాశే అయ్యింది. అయితే దానిని దెబ్బతీస్తూ పోవడం వల్లనే ఆయనకు ఓటమి తప్పలేదు. ప్రజల్లో ఉన్న సెంటిమెంట్‌ను గుర్తించినా, అందుకు కారణం అయిన ఉద్యమ నేతలను పక్కన పెట్టారు. వారిని అవమానించారు. ఇందుకు గద్దర్‌కు జరిగిన అవమానమే ఉదాహరణగా చెప్పుకోవాలి. అయితే కేసీఆర్ తనదైన రాజకీయంతో పదేళ్ల పాటు నెట్టుకు రాగలిగారు. ఈ పదేళ్లలో ఆయన తెలంగాణ సెంటిమెంట్ కు అతీతమైన ఓటు బ్యాంక్‌ను సృష్టించుకోవడంలో విఫలమ య్యారు. ఏ సామాజికవర్గాన్ని దగ్గర చేసుకోలేకపోయారు. కేసీఆర్ సొంత సామాజికవర్గం చాలా స్వల్పంగా ఉంటుంది. గత అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెడ్డి వర్గాలు కాంగ్రెస్ వైపు నిలిచాయని అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ సెంటిమెంట్ లేకపోవడంతో బీఆర్ఎస్ ఘోర పరాజయాల్ని చవి చూసింది. సెంటిమెంట్‌తో ఆదుకుంటున్నారని ప్రజలు కూడా గమనించారు. ఆయా కులాల వారిని ఆదరించడంలో వారికి పెద్దపీట వేయడంలో విఫలం అయ్యారు. ఉమ్మడి అంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ బలంగా ఉండటానికి కారణం అన్నివర్గాల మద్దతే కారణం. విప్లవాత్మక నిర్ణయాలు, బీసీ నేతలకు అవకాశాలు కల్పించడం ద్వారా ఆ పార్టీకి మద్దతుగా ఉండేలా చూసుకున్నారు. ఇప్పుడు ఆ పార్టీ ఉనికి లేకపోవడంతో బీసీ వర్గాలు ఇతర పార్టీల వైపు మళ్లాయి.

# మోడీ పాలనంతా ప్రజావ్యతిరేకమే!



న్యూఢిల్లీ,రెండు నెలల్లో 10 సంవత్సరాల మోడీ పాలన పూర్తి అవుతుంది. ఈ పది సంవత్సరాలలో ఆయన పాలనను గమనిస్తే అన్ని రంగాల్లోనూ విఫలత వెల్లడవుతుంది. వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. ఫలితంగా గ్రామీణ, పట్టణ పేదలు, కార్మికులు ఉపాధికి దూరమవుతున్నారు. ఉపాధి లేమి తో నిరుద్యోగం పెరుగుతూ ఉంది. పేదరికం, నిరుద్యోగం పెరుగుతుండగా ఇంకొక వైపు సంపద కేంద్రీకరణ పెరుగుతోంది. మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల దేశం అప్పుల్లో కూరుకుపోతూ ఉంది. భారత దేశంలో పని చేసే జనాభాలో 50% పైగా వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఇంత ప్రాధాన్యత గల వ్యవసాయ రంగాన్ని మోడీ ప్రభుత్వ సంక్షోభంలోకి నెడుతూనే ఉంది.2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు నని చెప్పిన మోడీ అందుకు విరుద్ధంగా రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారు. పంటలకు న్యాయమైన మద్దతు ధరలు ప్రకటించి వాటికి చట్టబద్ధత కల్పించడానికి వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఉత్పత్తి ఖర్చులు పెరగడం, పంటలకు న్యాయమైన ధరలు లభించకపోవడం వల్ల వ్యవసాయం ద్వారా నామమాత్రపు ఆదాయమే లభిస్తోంది.జాతీయ శాఖ 2021 సెప్టెంబర్ 10న ప్రకటించిన నేషనల్ శాంపిల్ సర్వే ప్రకారం చిన్న రైతులకు వ్యవసాయం ద్వారా రోజు వారి సగటు ఆదాయం 27 రూపాయలు. నెలకు రూ. 816 కాగా, సంవత్సరానికి 3,898 రూపాయలు మాత్రమే. వ్యవసాయ ఆదాయంతో పాటు ఇతర మార్గాల ద్వారా వచ్చే ఆదాయం కలుపుకుంటే కుటుంబ ఆదాయం కొంత పెరుగుతుంది. పంటలకు న్యాయమైన ధరలు లభించక రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. 2012- 13లో వ్యవసాయ కుటుంబాల సగటు అప్పు రూ. 47వేలు కాగా, నేడు రూ. 80 వేలకు పైగా ఉంది.మోడీ పాలనలో అప్పుల పాలైన లక్షా 25 వేల మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2020 మూడు వ్యవసాయ చట్టాలు చేసి ధరల ప్రకటన నుండి, పంటల కొనుగోళ్ళ నుండి తప్పుకో మోడీ ప్రభుత్వం ప్రకటించింది. తమ పంటలు ఇష్టమైన ధరకు దేశంలో ఎక్కడైనా అమ్ముకోవచ్చనే మాయ మాటలతో రైతులను బడావ్యాపారుల కబంద హస్తాల్లో పెట్టింది. రైతులు ప్రమాదకర చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించడంలో ఆ చట్టాలను రద్దు చేసినా దొడ్డిదారిన అమలు జరుపుతూనే ఉంది. ఉత్పత్తులు, విత్తనాల ధరల పెరుగుదల అరికట్టలేకపోయింది. రైతులకు సబ్సిడీలను తగ్గించుకుంటూ వస్తున్నది. వ్యవసాయాన్ని దండగ అన్నఅభిప్రాయం రైతాంగంలో కలుగజేసి, వారి భూములు కాంట్రాక్టు వ్యవసాయానికి, కంపెనీలకు అప్పగించే విధానాలు అమలు జరుగుతున్నాయి. ప్రభుత్వ విధానాల ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం.అధికార మార్పిడి దగ్గర నుండి నేటి మోడీ పాలన వరకు దేశ ప్రయోజనాలకు అనుగుణమైన పారిశ్రామిక విధానం అమలు జరగలేదు. సామ్రాజ్యవాదులు, బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుగుణంగా పారిశ్రామిక విధానం అమలులో ఉంది. మోడీ పాలనలో పారిశ్రామిక విధానం బడా పెట్టుబడిదారుల చుట్టూ తిరుగుతోంది. వలస పాలనలోను, అధికార మార్పిడి తర్వాత సామ్రాజ్యవాదులకు, విదేశీ పెట్టుబడిదారులకు, దళారీలుగా వ్యవహరించిన టాటా, బిర్లాల చట్టూ పారిశ్రామిక విధానం చాలా కాలం కొనసాగితే, నేడు ప్రధాని మోడీకి ప్రియమైన అదానీ, అంబానీల చట్టాలు తిరుగుతున్నాయి. తన ఇష్టలైన వారికి ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ కట్టబెడుతున్నారు.పెట్టుబడిదారులకు అనేక రాయితీలు ఇస్తున్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు బ్యాంకులకు బడా పెట్టుబడిదారులు బాకీ పడిన రూ. 10 లక్షల కోట్ల మొండి బకాయిలను రద్దు చేసింది. దేశంలోని అత్యంత విలువైన ప్రభుత్వ రంగ సంస్థలను చవకగా అమ్మడం ద్వారా ఎగనామంల దోపిడీకి దేశాన్ని నిలయంగా మార్చారు. 2015-2022 మధ్య కాలంలో రూ. 6.50 లక్షల కోట్ల ప్రభుత్వ రంగ సంస్థల వాటాలను ఆశ్రితులకు ప్రధాని మోడీ కట్టబెట్టారు. గత పది సంవత్సరాల్లో లాభాల్లో ఉన్న 64 కేంద్ర ప్రభుత్వ సంస్థలను మూసి వేసి వాటిని అమ్మ చూస్తున్నారు. వ్యవసాయ రంగానికి తోడ్పాటుగా ఉన్న ఉత్పత్తుల రంగంలో 8 ప్రభుత్వ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణకు రంగం సిద్ధం చేసింది.సంపద పన్నును రద్దు చేసింది. ఈ పన్నును 30 నుంచి 22% తగ్గించింది. ఫలితంగా దేశానికి రూ. లక్షా 84 వేల కోట్ల నష్టం జరిగింది. 2021లో ప్రభుత్వ రంగ సంస్థలు జరిపిన సర్వే వివరాల ప్రకారం దేశంలోని 255 ప్రభుత్వ రంగ కంపెనీల్లో 177 కంపెనీలు నికర లాభాన్ని గడించటం గమనిస్తే, ప్రభుత్వ రంగ సంస్థలు నష్టాల్లో ఉన్నాయని, వాటిని అమ్మవేస్తామని మోడీ ప్రభుత్వం చెప్పేది ఎంత బూటకమో తెలుస్తున్నది. భారత దేశంలో విదేశీ పెట్టుబడులు 2020 నాటికి 13% పెరిగి 57 మిలియన్ల అమెరికన్ డాలర్లు చేరుకున్నాయి. మోడీ పాలనలో పారిశ్రామిక విధానం దేశం, విదేశీ బడా పెట్టుబడిదారుల దోపడీ ప్రయోజనాలకే ఉపయోగంగా మారింది.ఉపాధి, నిరుద్యోగ యువతను తీవ్రంగా వెంటాడుతోంది. యువతలో ఉన్న అసంతృప్తిని తనకు అనుకూలంగా మార్చుకోవడానికీ ఎన్‌డిఏ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ 2014 ఎన్నికల ప్రచారం ప్రకటించారు. దీనికి నిరుద్యోగ యువత ప్రభావితమై ఎన్‌డిఎకు అనుకూలంగా మారారు. ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావడానికి ఓట్లు బాగా దోహదపడ్డాయి.అధికారాన్ని చేపట్టిన మోడీ ప్రభుత్వ ఉద్యోగ కల్పనలో పూర్తిగా విఫలమైంది. మోడీ విధానాల వల్ల దేశంలో నిరుద్యోగం తీవ్రంగా పెరిగింది. దేశంలో 15 సంవత్సరాలు అంత కంటే ఎక్కువ వయసు గల గ్రాడ్యుయేట్లలో నిరుద్యోగంలో 13.4% మంది కేంద్ర ప్రభుత్వానికి చెందిన పీరియాడిక్ లేబర్ సర్వే జూన్ 2022లో. ప్రకటన దిగ్గజాల్లో ఒకరైన అజీమ్ ప్రేమజీ విశ్వవిద్యాలయం ఇటీవల విడుదల చేసిన సర్వే ప్రకారం 25 సంవత్సరాల గ్రాడ్యుయేట్లలో 42.3%, ఉన్నత మాధ్యమిక విద్య పూర్తి చేసిన వారిలో 21.4% నిరుద్యోగులుగా ఉన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 నాటికి 10.05% నిరుద్యోగ రేటు పెరిగింది. 2021 ప్రారంభం నుంచి నేటి వరకు 2.5 కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయారు. కనీసం భారతదేశం 2 కోట్ల ఉద్యోగాలు అవసరం కాగా, అందులో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.2012లో నిరుద్యోగం 2.1% ఉండగా, అది 2018లో నేషనల్ సర్వే సంస్థ ప్రకారం 6.1% పెరిగింది. మోడీ 2014లో అధికారంలోకి వచ్చేనాటికి దేశంలో 22.4% మందికి ఉపాధి లేదు. మోడీ పాలన 9 సంవత్సరాల్లో సగటు 24.74% పెరిగింది.అధికార మార్పిడి జరిగినప్పుడు వలస పాలకుల కార్మిక చట్టాలే అమలులో ఉన్నాయి. భారత్‌లో కొత్త లేబర్ కోడ్‌లు తయారు చేయటానికి 2013 %ఖూజు% ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. తన ప్రతిపాదన కమిటీ ఆగస్టు 2018 మోడీ ప్రభుత్వానికి అందజేసింది. బిజెపి మొదటి నుంచి కార్మిక వ్యతిరేకత ఉంది. మోడీ నాయకత్వాన 2014లో ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మిక చట్టాల సవరణకు పూనుకుంది. 2015లో జరిగిన 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ లో మోడీ మాట్లాడుతూ అనవసరమైన కార్మిక చట్టాలు తొలగించబడుతున్నాయని అన్నారు.అదే సమయంలో కార్మికత్వ శాఖ ప్రస్తుతం ఉన్న 44 మంత్రి కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా నిర్ణయించినట్లు ప్రకటించింది. జులై 2015లో కార్మిక చట్టాలలో సవరణలు జరుగవలసి ఉంటుంది మరీ మోడీ అన్నారు. కార్మిక సంఘాలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. కార్మిక వర్గం తీవ్ర వ్యతిరేకత వల్ల మోడీ ప్రభుత్వం వెంటనే కార్మిక చట్టాలను సవరించకుండా, సవరణ గురించి ప్రచారం చేస్తూ 2022లో 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తూ జిఓ విడుదల చేసి 2023లో పార్లమెంట్ ప్రవేశపెట్టిన ఆమోదం పొందింది. కార్మిక వర్గాలు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు నాలుగు లేబర్ కోడ్ ల ద్వారా మోడీ ప్రభుత్వం హరిస్తూ, పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడింది. వారికి విశేష అధికారాలు కల్పించింది.300 కంటే ఎక్కువ మంది కార్మికులు ఉన్న సంస్థల్లో మాత్రమే ఉద్యోగులను తొలగించడానికి, లే ఆఫ్ లేదా రిట్రెంచ్ కోసం ప్రభుత్వ ముందస్తు అనుమతి కావాలి. అంతకు తక్కువ ఉన్న సంస్థల్లో ముందస్తు అనుమతి తీసుకోకుండా పరిశ్రమ అధిపతులకు నిర్ణయం తీసుకునే అధికారం కల్పించబడింది. సమ్మె నోటీసు ఇవ్వడానికి గడువు 18 నుండి 60 రోజులకు పొడిగించింది. పని గంటలను 8 నుండి 12 గంటలకు మార్చింది. ట్రిబ్యునల్‌లో వివాదాలు నడుస్తున్న సమయంలో సమ్మెలకు వెళ్ళడం నిషేధించింది. అన్ని కార్మికుల హక్కులను కాలరాచేవే. కార్మికులను తొలగించడానికి, లే ఆఫ్లు ప్రకటించడానికి యజమానులకు హక్కులు కల్పించబడ్డాయి.ఇది కార్మికులను యజమానులకు బానిసలను చేయడమే. నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు వెల్లడవుతున్నాయి. పౌరసత్వ చట్ట సవరణల మతాల మధ్య, ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్నది. ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలపై రాజ్యాంగ సంస్థలను ప్రయోగించి, కేసులు బనాయించి జైళ్ల పాలు చేస్తున్నారు. ఈ విధంగా ప్రజా వ్యతిరేక, నిరంకుశ పాలన సాగుతోంది. మోడీ ప్రభుత్వ నిరంకుశ పాలనను దేశ ప్రజలందరూ వ్యతిరేకించాలి.

# పులివెందులలో టిడిపి అభ్యర్థికి రక్షణ పెంచాలి

అమరావతి:ఏపీలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా వైసీపీ నేతలు యథేచ్ఛగా ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ ఆరోపిస్తోంది. ఈ మేరకు పలుమార్లు ఏపీ ఎన్నికల సంఘం దృషికి తీసుకెళ్లింది. ఈ విషయంపై ఏపీ ఎన్నికల అధికారులకు పలుమార్లు టీడీపీ నేతలు ఫిర్యాదు చేసినా గట్టి చర్యలను తీసుకోలేదు. ప్రతిపక్షాలపై అధికార వైసీపీ దాడులకు ఉసిగొల్పుతోందని.. ఇలాంటి దాడులు ఏపీలో రోజురోజుకూ పెరిగి పోతున్నాయని టీడీపీ నేతలు మరోసారి కేంద్ర ఎన్నికల సంఘానికి గురువారం నాడు ఫిర్యాదు చేశారు. పులివెందుల అసెంబ్లీపై ప్రత్యేక దృష్టిసారించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి తెలుగుదేశం మాజీ రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర లేఖ రాశారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు తగు చర్యలు తీసుకోవాలని ఈసీఐ ఆదేశించినా కొంతమంది అధికారులు మాత్రం అధికార పార్టీ ఒత్తిడితో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పులివెందులలో జగన్ రెడ్డిపై పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి బీటెక్ రవికి భద్రత లేదని అన్నారు. ఈ నియోజకవర్గంలో తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ గతంలోనే ఈసీఐకి తాము లేఖ రాశామని గుర్తు చేశారు. పులివెందుల చినచౌక్, రూరల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి గత ఐదేళ్లుగా ఒకే స్థానంలో పనిచేస్తున్నారని చెప్పారు. కానీ జిల్లా ఎస్పీ ఈ విషయంలో అధికార పార్టీకి సహకరిస్తున్నారన్నారు. వెంటనే సదరు ఎస్పీపై చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార పార్టీకి కొంతమంది నేతలు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించిన అశోక్ రెడ్డిని వెంటనే బదిలీ చేసి, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పెంచాలని లేఖలో కనకమేడల కోరారు. జగన్ రెడ్డిపై పోటీ చేస్తున్న బీటెక్ రవికి ఎలాంటి ప్రాణహాని లేదని స్థానిక ఎస్పీ చెప్పడం అబద్ధమని అన్నారు. రవికి భద్రత కల్పించే విషయంలో ఎన్నికల అధికారులైన డీఈఓ, సీఈఓలు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని చెప్పారు. ఇది ఎన్నికల అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ఎంపికలో పోటీ చేస్తున్న అభ్యర్థులను ఎన్నికల అధికారులు, పోలీసులు సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని ఈసీఐ చాలా స్పష్టంగా చెప్పిందని గుర్తుచేశారు. కానీ స్థానిక ఎస్పీ పులివెందులలోని మొత్తం 68 కేంద్రాల్లో కేవలం 32 మాత్రమే సమస్యాత్మక కేంద్రాలని ఏకపక్షంగా నిర్ణయించారని మండిపడ్డారు. ఎస్పీ నిర్ణయించిన కేంద్రాల్లోనే డీఈఓ ఫైనల్ చేసి ఏపీ సీఈఓకు పంపారని అన్నారు. పులివెందుల డెవలప్మెంట్ అథారిటీ ఓఎస్‌డీ అనిల్ కుమార్ రెడ్డి వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. అనిల్ కుమార్ రెడ్డి అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసినందుకు సీఎం జగన్ ఆశీస్సులతో ఇటీవల ఐఏఎస్ క్యాడర్ పొందారని.. ఈ విషయంపై కూడా విచారించాలని కోరారు. పాడా ఆఫీస్‌ను ఇటీవల పులివెందుల రిటర్నింగ్ అధికారి ఆఫీసుకు ప్రక్కనే ఉన్న మినీ సెక్రటరీయట్‌కు మార్చారని అన్నారు. వైసీపీ ఎన్నికల కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ఖంఆం ఆఫీసును ఎన్నికల ఆఫీసు దగ్గరకు మార్చారని చెప్పారు. అయినప్పటికీ ఈ విషయంపై జిల్లా ఎలక్షన్ ఆఫీసర్ (డీఈఓ) ఎలాంటి అభ్యంతరం ఎందుకు వ్యక్తం చేయట్లేదని ప్రశ్నించారు. పైన పేర్కొన్న విషయాలపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టితో బీటెక్ రవికి వెంటకే భద్రత కల్పించాలని కోరారు. స్పెషల్ పోలీస్ పర్యవేక్షకుడి ద్వారా పులివెందులలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నిష్పక్షపాతంగా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పోలీసులతో సమానంగా ఒక వ్యవస్థనే నడిపిస్తున్న అశోక్ రెడ్డిని వెంటనే వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కనకమేడల రవీంద్ర కోరారు.


# మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తత

టెహ్రాన్,మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఆ ప్రాంతంలోని అన్ని దేశాలు ఆందోళనకు గురవుతున్నాయి. ఇటీవల సిరియాలోని ఇరాన్ ఎంబసీపై ఇజ్రాయిల్ వైమానిక దాడుల నేపథ్యంలో ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఇజ్రాయిల్ దాడిలో ఇరానియన్ మిలిటరీ, ఖుద్స్ ఫోర్స్ టాప్ జనరల్‌తో పాటు మరో ఆరుగురు ఇరాన్ సైనిక అధికారులు మరణించారు. ఈ దాడి తర్వాత ఇజ్రాయిల్ తప్పకుండా ప్రతికారాన్ని ఎదుర్కొంటుందని ఇరాన్ వార్నింగ్ ఇచ్చింది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ బుధవారం మాట్లాడుతూ.. ఇజ్రాయిల్ తప్పక శిక్షించబడాలి అని అన్నారు. అయితే, ఏప్రిల్ 1న సిరియా దమాస్కస్ దాడికి ఇజ్రాయిల్ బాధ్యత వహించలేదు. రంజాన్ తర్వాత ఎప్పుడైనా ఇరాన్, ఇజ్రాయిల్‌పై దాడికి తెగబడొచ్చనే వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో పలు దేశాలు తమ పౌరులకు కీలక ఆదేశాలు జారీ చేస్తున్నాయి. తాజాగా ఏప్రిల్ 13 వరకు ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కి వెళ్లే లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానాలను నిలిపేస్తున్నట్లు ఆ సంస్థ గురువారం తెలిపింది. ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి టెహ్రాన్‌కి విమానాలను నడపకూడదని నిర్ణయించుకుంది. రష్యా తన పౌరుల్ని మిడిల్ ఈస్ట్, ముఖ్యంగా ఇజ్రాయిల్, లెబనాన్, పాలస్తీనా భూభాగాలకు వెళ్లొద్దని కోరింది. ఈ ప్రాంతంలోని అన్ని దేశాలు సంయమనం పాటించాలని రష్యా కోరింది. మరోవైపు ఇరాన్ దాడి చేస్తుందనే వార్తల నేపథ్యంలో ఇజ్రాయిల్ పూర్తిగా అప్రమత్తమైంది. దక్షిణ గాజాలోని ఇజ్రాయిల్ దళాలను వెనక్కి రప్పించింది. ఇజ్రాయిల్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో బంకర్లను సిద్ధం చేస్తోంది. మరోవైపు జీపీఎస్ నావిగేషన్‌పై నియంత్రణ విధిస్తోంది. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మాట్లాడుతూ.. మేము రక్షణ, దాడి రెండింటిలోనూ సంసిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.

## విధుల్లో ఉన్న కండక్టర్‌పై దాడి

గద్వాల: గద్వాల జిల్లాలో కండక్టర్ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దాడికి పాల్పడిన కేసులో ఇద్దరు వ్యక్తులకు స్థానిక కోర్టు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.500 చొప్పున జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే.. బీ కృష్ణయ్య అనే కండక్టర్ గద్వాల ఆర్టీసీ డిపోలో విధులు నిర్వర్తిస్తున్నారు. 15 మార్చి 2015న అలంపూర్ నుంచి కర్నూల్‌కు వెళ్తున్న బస్సులో డ్యూటీలో ఉన్నారు. అలంపూర్ వద్ద తాగిన మత్తులో చాకలి శ్రీనివాస్, గోపి బస్సు ఎక్కి డోర్ వద్దే నిల్చని అసభ్యంగా ప్రవర్తించారు. బస్సెక్కే ప్రయాణికులను అసభ్యంగా తాకడం, ఉమ్మివేయడం వంటి వికృత పనులు చేస్తుండడంతో గమనించిన కండక్టర్ ఇద్దరిని మందలించారు. దాంతో కోపోద్రిక్తులైన ఇద్దరు కండక్టర్‌పై దాడికి పాల్పడ్డారు. తిరుగు ప్రయాణంలోనూ మళ్లీ అదే బస్సెక్కి కండక్టర్ విధులకు ఆటంకం కలిగించడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో గద్వాల కోర్టు తీర్పును వెలువరించింది. ఇద్దరిని దోలుషుగా తేల్చింది. ఇద్దరికి రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.500 జరిమానా విధించింది. ఈ ఘటనపై ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే సహించమని స్పష్టం చేశారు. దౌర్జన్యాలకు దిగితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్, ఆర్టీసీ అధికారులకు యాజమాన్యం తరఫున అభినందనలు తెలిపారు.

# కాళేశ్వరం బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు




హైదరాబాద్: వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడానికి వీలుగా కాళేశ్వరం బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్‌ట్రాక్ చీఫ్(జనరల్) అనిల్‌కుమార్ కాంక్ట్ సంస్థలకు సూచించారు. డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా శాశ్వత మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేసి.. వర్షాకాలంలో నీటి నిల్వ చేయడంపై బుధవారం ఈఎన్సీ నిర్వహించిన సమావేశంలో కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డి, సీడీఓ చీఫ్ ఇంజినీర్‌మోహన్‌కుమార్, కాడా చీఫ్ ఇంజినీర్ చంద్రశేఖర్, కాళేశ్వరం ఎస్.ఐ. కరుణాకర్, మూడు బ్యారేజీల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు తిరుపతిరావు, యాదగిరి, ఓంకార్ సింగ్, ఎల్ అండ్ టీ, ఆఫ్కాన్స్, నవయుగ, మేఘా గుత్తేదారు సంస్థల ప్రతినిధులు సురేశ్, మల్లికార్జునరావు, మనోజ్, బ్రహ్మయ్య ఉన్నారు. ఇప్పటి వరకు జరిగిన వస్తువులను పక్కనపెట్టి.. తాత్కాలిక మరమ్మతులు చేసి నీటిని నిల్వ చేయడంపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ప్రతిపాదించింది. అయితే తాత్కాలిక పనుల్లో భాగంగా ఏయే పనులు చేపట్టాలి, ఏ పని ఎంత చేయాలి, ధరలు ఎంత, డిజైన్లు ఎవరిస్తారని కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు ప్రశ్నించారు.మూడు బ్యారేజీలు, పంపుహౌస్‌లకు కలిపి దాదాపు రూ.600 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, డిఫెక్ట్‌లయబిలిటీ పీరియడ్‌లో ఏమైనా సమస్య వస్తే తప్పదని.. ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్‌కు మూడేండ్లు బిల్లులు చెల్లించకపోతే ఏం చేయగలమని వారు చెప్పినట్లు తెలిసింది. సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది. 'బ్యారేజీల పటిష్ఠానికి సంబంధించిన పరీక్షలు చేయలేదు. నీటిని పూర్తిగా తొలగించడం ఇదే మొదటిసారి. రెండు బ్యారేజీల్లో ఇసుక మేట వేసి ఉంది. బ్యారేజీలు కట్టి రిజర్వాయర్లలాగా వినియోగించడం వల్ల సమస్యలొచ్చాయి' అనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేసినట్లు తెలిసింది.మేడిగడ్డరేజీ ఏడో బ్లాక్ బ్యాకు షీట్ పైల్స్ వేసి గ్రౌటింగ్ చేయడం, రాఫ్ట్ కింద గుంతలు ఏ మేరకు ఉన్నాయో నిర్ధారించుకొని చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ఇంజినీర్లు కోరినట్లు తెలిసింది. పంపుహౌస్‌లు మళ్లీ మునగకుండా ఏం చేయాలన్న దానిపై చర్చించినట్లు తెలిసింది. బ్యారేజీల దిగువన నీటి వేగానికి తగ్గట్టుగా చర్యల విషయంలో డ్యాం సేఫ్టీ అథారిటీ పరిశీలనల ఆధారంగా శాస్త్రీయంగా పనులు చేపట్టాలని కొందరు సూచించినట్లు తెలిసింది. అయితే ఏయే మరమ్మతులు చేయవలసి ఉంటుంది, ఎంత వ్యయమవుతుంది, దాన్ని ఎవరు భరించాలనేది తేలకుండా ప్రస్తుతం ముందుకెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది.

## కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరు

నల్గొండ,బీజేపీ కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ది పొందాలని చూస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. దేశ ఐక్యతకు జరగబోయే ఎన్నికలే నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి 10 ఏళ్ల పాటు సీఎంగా ఉంటారన్నారు. కాంగ్రెస్ 10 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నారు. కాంగ్రెస్‌లో ఏకనాథ్ షిండేలు లేరన్నారు. అలాగే తమ పార్టీలో గ్రూపులు లేవని కోమటిరెడ్డి అన్నారు.

అగ్రనేత



# ప్రమాదకర పరిస్థితికి మేడిగడ్డ బ్యారేజ్

హైదరాబాద్, మేడిగడ్డ ప్రాజెక్టు రోజురోజుకు కుంగుతూ ఆందోళన కలిగిస్తోంది. బ్యారేజ్ 20వ పిల్లర్ ఇప్పటివరకు 5 అడుగులకుపైగా కుంగిపోయి ప్రమాదకర పరిస్థితిలో ఉంది. పిల్లర్ మధ్యలో పగుళ్లు రోజురోజుకూ విస్తరిస్తున్నాయి. మట్టికట్ట కింద నుంచి వాటర్ లీక్ అవుతోంది. 7వ బ్లాకుపై ఉన్న 11 పిల్లర్లలోనూ సింకింగ్ ప్రభావం కనిపిస్తోంది. గతనెల నుంచి ఇప్పటివరకు 2 ఫీట్లకు పైగా 7వ బ్లాకు సింక్ అయింది. ప్రాజెక్టు ఫౌండేషన్‌లోని రాఫ్ట్ సైతం బ్రేక్ అయినట్టు సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి, పియర్స్ భారీగా దెబ్బతినడానికి నాణ్యత, నిర్వహణ లోపాలతోపాటు అనేక వైఫల్యాలు ఉన్నట్టు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్మెంట్ దర్యాప్తులో వెల్లడైంది. ప్రమాదకర స్థితికి చేరుకుంటున్న మేడిగడ్డ ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టడం అసాధ్యమని నిపుణులు అంటున్నారు. పిల్లర్లు కుంగిన కారణంగా ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. నీటిని నిల్వ చేస్తే బ్యారేజ్ సామర్థ్యం దెబ్బ తింటుందని నిపుణుల బృందం హెచ్చరించడంతో కొద్దినెలల క్రితం నీటిని కిందకు వదిలేశారు. కుంగిన పిల్లర్లకు మరమ్మతులు చేయడం కన్నా కూల్చడమే బెటర్ అని నిపుణులు సూచించారు. డైమండ్ కటింగ్ పద్ధతిలో కూల్చడానికి రెండు, మూడు నెలలు పట్టవచ్చని అంటున్నారు. ముంబై నుంచి డైమండ్ కటింగ్ మెషీన్లు తెప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు బ్యారేజ్ ఫౌండేషన్‌పై దర్యాప్తు చేసి నివేదికివ్వాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆదేశాలు ఇచ్చింది. మేడిగడ్డ బ్యారేజీని మొత్తం నీటి నిల్వ 16.17 టీఎంసీలు. మేడిగడ్డ ప్రాజెక్టు ఎనిమిది బ్లాకులలో 85 గేట్లను అమర్చడానికి 3వేల 625 కోట్లు వ్యయం చేశారు. బ్యారేజ్ ప్రారంభం అయిన నాలుగున్నర సంవత్సరాలకే పనికిరాకుండా పోయింది. గత ఏడాది అక్టోబర్‌లో 7వ బ్లాకులోని మూడు పిల్లర్లు కుంగిపోయాయి. అంతకుముందు 20వ పిల్లర్ 5 ఫీట్లకు పైగా లోతుకు కుంగిపోయి పెద్దపెద్ద క్రాక్‌లు వచ్చిన సంగతి తెలిసిందే. ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ నివేదిక కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. నివేదిక వచ్చాక తదుపరి చర్యలు చేపట్టవచ్చని అంటున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు పరిస్థితిని అంచనా వేసేందుకు పోటాపోటీ పర్యటనలు చేసిన అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నాయి.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాలకు ప్రాధాన్యం

హైదరాబాద్,మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను, సమసమాజ కార్యాచరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. పదేండ్ల తమ పాలనలో సబ్బండ వర్గాల కోసం అమలుచేసిన కార్యక్రమాల వల్ల సామాజిక ప్రగతి కార్యాచరణకు దారితీసిందని గుర్తుచేసుకున్నారు. ఒకనాడు అల్ప దృష్టితో, నిర్లక్ష్య ధోరణులతో వెనుకబడిన సమాజంగా తెలంగాణ మారిందని చెప్పారు. ఉద్యమ కాలం నుంచి రగిలిన సబ్బండ వర్గాల చైతన్యం రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేసిందన్నారు. ఈ మొత్తం క్రమంలో మహాత్మా పూలే స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు. తమ పదేండ్ల పాలన కాలంలో అమలైన పథకాల కార్యాచరణ బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని ద్విగుణీకృతం చేసిందని తెలిపారు. అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపిందన్నారు. అదే స్ఫూర్తి, కార్యాచరణ కొనసాగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో బహుజనులు సమానత్వం సాధించేలా కృషి చేయడమే పూలేకు ఘన నివాళి అన్నారు. కాలంతో సంబంధం లేకుండా చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పూలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కులవివక్ష, అసమానతలపై ఆనాడే పూలే పోరాడారని చెప్పారు. విద్యతోనే సమానత్వం వస్తుందని, సావిత్రిబాయితో కలిసి అందరికి విద్య అందించేందుకు కృషి చేశారని తెలిపారు. తెలంగాణలో భవన్‌లో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధసూదన్ చారి, కర్నెప్రభాకర్, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి పూలేకు కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. వెయ్యికి పైగా గురుకులాలు ఏర్పాటుచేసి నాణ్యమైన విద్య అందించామన్నారు.గురుకులాల్లో ఒక్కో విద్యార్థిపై రూ.లక్ష 25 వేలు ఖర్చుచేశామని తెలిపారు. జ్యోతిబా పూలే స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం కొనసాగిందని చెప్పారు. ప్రతి పాఠశాలను ఇంటర్మీడియట్ కాలేజీకి అప్‌గ్రేట్ చేశామని, బీసీ విద్యార్థుల కోసం 33 డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు. విదేశాల్లో చదువుకునే వారికి రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ ఇచ్చామన్నారు. ఈ విషయంలో దళిత, గిరిజన, బహుజన, అగ్రవర్ణ పేదలనే వివక్ష చూడలేదని చెప్పారు. టాటాలు, బిర్లాలు మాత్రమే ముఖ్యంకాదని, తాతలనాటి కులవృత్తులు కూడా అంతే ముఖ్యమని ఆచరణాత్మకంగా వాటికి ఒక్క రూపును, గౌరవాన్ని అందించామన్నారు. దేశమంతా స్కిల్ డెవలప్మెంట్ గురించి మాట్లాడుతున్నప్పుడు.. శతాబ్దాలుగా అందుబాటులో ఉన్న బహుజన వర్గాల నైపుణ్యం గురించి మాట్లాడిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తుచేశారు. అగ్గిపె÷-టటెలో పట్టిన చీర నేసే నేతన్న నైపుణ్యాన్ని తిరిగి గుర్తించామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉన్న అద్భుతమైన నైపుణ్యాన్ని కాపాడి వాటికి భద్రత ఇచ్చి వారికోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. యాదవులు, ముదిరాజులు తమ వృత్తి నైపుణ్యం ద్వారా దేశంలోనే రాష్ట్రాన్ని తమ రంగాల్లో అగ్రగామిగా నిలిపారని చెప్పారు. అదేవిధంగా ఒకప్పుడు ఊపిరి తీసుకునే నేతన్నలను ఈరోజు ఊపిరి పీల్చుకునే విధంగా తయారు చేశామన్నారు. కేసీఆర్ పథకాలతో నేత కార్మికులు నిలబడ్డారని, గీత కార్మికులకు సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఎంబీసీల కోసం వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. దళితబంధు, బీసీ బంధు, రైతుబంధు లాంటి పథకాలు ఆయా వర్గాల దశ మార్చాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా బడుగు బలహీన వర్గాలకు సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. అదేవిధంగా పార్లమెంట్ జనరల్ సీట్లలో సగం బీసీలకే ఇచ్చారని తెలిపారు. తద్వారా బీసీల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని చెప్పారు. కేవలం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసమే కాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయ అవకాశాల కోసం కూడా పాటుపడుతున్న పార్టీ తమదని చెప్పారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, వారి నుంచి ఓట్లు దండుకునేందుకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మ పూలే పేరుతో రూ.20 వేల కోట్లతో బీసీ సబ్ ఎ÷-లాన్ పెడతామన్నారని, అయితే ఓట్ ఆన్ అకౌంట్ బ్జడెట్‌లో ఒక్క రూపాయి కేటాయించలేదని చెప్పారు. రానున్న బ్జడెట్‌లో రూ.20 వేల కోట్లు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఓబీసీలకు ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని చెప్పారని, ఆ మాటను నిలుపుకోవాన్నారు. బీసీలకు అంతర్జాతీయ స్థాయి గురుకులాలు పెడతామన్నారని, మండలానికి ఒకటి చొప్పున వెంటనే ప్రారంభించాలన్నారు. రాబోయే మూడేండ్లలో ద్విశతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మహాత్మ జ్యోతిబాపూలే సమున్నత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీలో జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తమ నాయకురాలు కవిత డిమాండ్ చేశారని

# ఓటింగ్ క్రాసింగ్! అన్నిపార్టీల వ్యూహం ఇదే



విజయవాడ:ఏపీ ఎన్నికల ముఖచిత్రం రోజు రోజుకూ రసభరితంగా మారుతోంది. అటు అసెంబ్లీ, ఇటు లోక్‌సభ రెండూ ఒకేసారి జరగడం ఇక్కడ సమస్యగా మారింది. అభ్యర్థులకు ఇదో తలనొప్పిగా పరిణమించింది. అయితే.. అసెంబ్లీ అభ్యర్థులు కొన్నిచోట్ల తమకు ఓటేస్తే చాలు.. లోక్‌సభ ఓటు ఎవరికేసినా పర్వాలేదన్న ప్రచారం చేస్తున్నట్టు తెలుస్తోంది. అదేవిధంగా లోక్‌సభ అభ్యర్థులు కూడా ఒక ఓటు మాకు.. ఇంకోటి ఎటన్నా వేయండి అన్నట్టు ఓట్టు వేయించుకుంటున్నట్టు సమాచారం. ఇక.. ఆత్మీసభలు, కుల సంఘాల భేటీల్లో ఇదే తీరు కనిపిస్తోంది. దీంతో ఎవరిని నమ్మాలో, ఎక్కడ ఎన్ని ఓట్లు పడతాయో అనే అంచనాకు లీడర్ల రావడం లేదు. కాగా, ప్రభుత్వ వ్యతిరేకతపైనే కూటమి ఫోకస్ పెట్టినట్టు స్పష్టం అవుతోంది. అదే సానుకూలాంశంగా త్రికూటమి లీడర్లు ఉన్నారు. అధికార వైసీపీ మాత్రం గెలిస్తే కార్పొరేషన్ పదవులిస్తాం అనే ఊరడింపులు చేస్తున్నట్టు ప్రచారంలో జరుగుతోంది. అంతేకాకుండా కడపలో మాత్రం షర్మిల గెలుపు, ఓటములపై అప్పుడే బెట్టింగులు స్టార్ట్ అయ్యాయి. ఐపీఎల్ కంటే ఈ బెట్టింగులు జోరుగా జరుగుతున్నట్టు తెలుస్తోంది. వైఎస్ ఫ్యామిలీ ఇక్కడ ఆధిపత్య పోరాటం చేస్తుండడమే దీనికి కారణం.. మొత్తానికి అన్ని పార్టీలు క్రాస్ ఓటింగ్‌పైనే ఫోకస్ పెట్టినట్టు ప్రచారశైలి తీరు తెలియజేస్తోంది.ఏపీలో రెండు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలన్నీ తమ అభ్యర్థులను ఎంపిక చేసి బరిలోకి పంపించాయి. ఇక అభ్యర్థుల అసలు ఆట ప్రారంభమైంది. సిట్టింగ్‌లు, నాన్ సిట్టింగ్‌లు, లోకల్స్, నాన్ లోకల్స్.. సీనియర్స్.. జూనియర్స్ వీరితోపాటు వారసత్వ బిడ్డలు ..ఇలా వివిధ ముద్దు పేర్లతో అభ్యర్థులు ఓటర్ల గడప గడపను తట్టారు. నమస్కారాలు.. దండాలతో ప్రణమిల్లుతున్నారు. ఇక పనిలో పనిగా ఆత్మీయ సమావేశాలతో అలకపాన్పు మారాజులను బుజ్జగిస్తున్నారు. ఇక్కడే అసలు సిసలు రాజకీయ పాచికలు తెరమీదకు వస్తున్నాయి. అదే క్రాస్ ఓటింగ్ ప్రణాళిక. ఇందులో అందులేదనే సందేహంతో పని లేదు. పోటీ చేసే ఎంపీ మనోడు.. ఎమ్మెల్యే పరాయి కులపోడు. గమనించి..ఒక ఓటు మనకే.. ఇంకో ఓటు మీ ఇష్టం అంటూ.. క్రాస్ పోలింగ్ కథనూ ముందస్తుగా ఏపీలో నేతలు వినిపించటం విశేషం.

### ఊరూర తిరుతుంటే అన్నీ సమస్యలే

అధికార పార్టీ గెలుపే ధ్యేయంతో ఇప్పటికే సిద్ధం, మేమంతా సిద్ధం సభలతో జన సునామీ సృష్టిస్తోంది. పార్టీ కార్యకర్తలను, నాయకులను సిద్ధం చేసిన వైసీపీ అధినేత .. ప్రస్తుతం ప్రజలతో మమేకం అవుతున్నారు. తన పాలనలో లోటు పాట్లనూ అడిగి తెలుసుకుంటున్నారు. అభ్యర్థులు కూడా ఇప్పటికే తమ నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనల్లో మునిగి తేలుతున్నారు. ఇక కుటుంబ సభ్యులు కూడా ఏ ఓటరునూ వదలటం లేదు. 13వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానున్న తరుణంలో.. ఇప్పటికే ప్రత్యర్థి బలాన్ని , బలగాన్నీ బేరీజు వేసుకుని ప్రత్యర్థి శిబిరంలోని అసంతృప్తి బలగానికి వల వేస్తున్నారు.

### గెలిస్తే కార్పొరేషన్ పదవులు..

తాము గెలిస్తే తగిన ప్రాతినిధ్యం ఇస్తామని, స్థానిక సంస్థల్లో పదవులు, కార్పరేషన్లలో పదవుల్ని ఊరిస్తుంటే.. గ్రామ స్థాయి నాయకులకు అన్ని సమకూర్చుతున్నారు. ఓటర్ల నాడి ప్రకారం%ా% కులం, మద్యం, నోటు అన్నీ సిద్ధమని చెబుతున్నారు. అసెంబ్లీ అభ్యర్థి ఇంటింట ప్రచారం పూర్తి చేస్తే%ా% ఇక ద్వితీయ శ్రేణి రంగంలోకి దిగింది. ఇక్కడే కొత్త నేతలు కంగారెత్తుతున్నారు. సీట్లు రాని పరివారం అభ్యర్థి వెంట వెళ్తూనే%ా% చిరునవ్వులతో కోవర్టు ఆపరేషన్ ప్రారంభించారు. సిట్టింగ్ అభ్యర్థులకు గ్రామ స్థాయి సమస్యలు ఇరుకున పెడుతున్నాయి. నవరత్నాలతో ఆదుకున్నాం కదా.. అని చెబుతుంటే.. ఇది సరే తాగటానికి మంచినీళ్లేవి. బియ్యం తినగలమా? కూరగాయలు కొనగలమా? ఊళ్లోకి బస్సు వస్తోందా? మీ వ్యాపారాలు మీవి, మా బతుకులు మావి అని గ్రామీణ జనం నిలదీస్తున్నారు.

### ప్రభుత్వంపై వ్యతిరేకతే సానుకూలాంశం

టీడీపీ, జనసేన, బీజేపీ బలం లెక్కలతోప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకుపై ఆశతో.. ఇక అధికారం తమదేనని కూటమి ముందస్తుగానే విజయోత్సవంతో ఊరేగుతోంది. కానీ ఇక్కడే పైకి కానరాని తిరకాసే.. అడ్డంకిగా మారుతోంది. వైసీపీ సిట్టింగులకు ఏమాత్రం ఆలోచించకుండా టీడీపీ సీట్లు ఇచ్చేసింది. ఇక అసెంబ్లీలో అడుగుపెడితే చాలు అనే నినాదంతో జనసేన త్యాగశీలి అవతారం ఎత్తింది. ఓటు బ్యాంకులో కనీస జాడ కూడా లేదని బీజేపీ సీట్ల కోసం వెంపర్లాడింది. ఎట్టకేలకూ అధికారం రావాలంటే ఈ కూటమి తప్పదని టీడీపీ అధినేత చంద్రబాబు , జనసేనాధిపతి పవన్ కళ్యాణ్ %ా% ఒకటి కాదు ఐదారు మెట్లు కిందకు దిగారు. బీజేపీకి దక్కిన ఆరు ఎంపీ సీట్లల్లో వైసీపీకే ఎక్కువ విజయావకాశాలు కనిపిస్తున్నాయి. టీడీపీ, జనసేన ఓటు బ్యాంకు స్థిరంగా ఉంటేనే బీజేపీకి ఎంపీ సీట్లు దక్కుతాయి. కానీ ఇక్కడే బీజేపీ అభ్యర్థుల ఎంపీపైనే అసలు సిసలు తగువులాట పీట ముడి వీడటం లేదు. విశాఖపట్నం, నరసాపురం ఎంపీ స్థానాలపై బీజేపీ పట్టువీడటం లేదు. దీనికి తోడు ఈ రెండు సీట్లు తమకు ఇస్తే గెలుస్తామని టీడీపీ చెబుతోంది. పార్టీ మారిన నాయకులకు ఇట్టే సీటు ఇచ్చిన తెలుగుదేశం పార్టీకి.. రఘురామ కృష్ణం రాజే పెద్ద సమస్యగా మారారు. ఆయనకు అసెంబ్లీ సీటు ఇస్తే ఉండిలో టీడీపీ గల్లంతే. నరసాపురం అడిగితే బీజేపీకి కోపం. ఏం చేయాలో తెలియని స్థితిలో చంద్రబాబునాయుడు కొట్టి మిట్టాడుతున్నారు. ఇక ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకతను పెంచటమే ధ్యేయంగా పావులు కదుపుతుంటే.. అటు ఎంపీ అభ్యర్థుల బలగాలు మాత్రం క్రాస్ ఓటింగ్ పైనే అత్యంత శ్రద్ధ పెడుతున్న మాట వాస్తవం.

### కాంగ్రెస్ లోనూ గోలే..

ఏపీలోనూ ఆపరేషన్ కర్నాటక, ఆపరేషన్ తెలంగాణ వ్యూహంతో తమ ఉనికిని చాటుకోవాలని కాంగ్రెస్ తెగ ఉబలాట పడుతోంది. కానీ ఇక్కడ ఒకే ఒక కడప స్థానంపైనే జనం దృష్టి పడింది. కాంగ్రెస్ కూడా ఓట్లు చీల్చుతుందా? లేదా? అనేది ఇంకా రాజకీయ పరిశీలకులను వేధిస్తున్న ప్రశ్నే. అసెంబ్లీ టిక్కెట్లు రాని అభ్యర్థులు అప్పుడే కోవర్ట్ ఆపరేషన్ ప్రారంభించటం, వాళ్లందరినీ ఆరేళ్లు పార్టీ నుంచి బహిష్కరించటం ఇత్యాధి ఘటనలకు తెర లేచింది. కోస్తాలో, ఉత్తరాంధ్రలోఇప్పుడిప్పుడే వైసీపీ నేతలు కాంగ్రెస్ శిబిరానికి చేరుతున్నారు. వీరందరికీ సీటు లభించినా.. గెలిచే అవకాశాలపైనే అనుమానాలు తప్పటం లేదు. ఏతావాత కడపలో వైఎస్ తనయ షర్మిల రాజకీయ భవిష్యత్తుపైనా అనేక ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గెలుపు, ఓటములపై బెట్టింగులు మొదలయ్యాయి. ఇక్కడ కూడా క్రాస్ ఓటింగ్ జాడ్యం తెరమీదకు వచ్చింది. ఎంపీ ఓటు షర్మిలకు, అసెంబ్లీ ఓటు స్థానిక అభ్యర్థికే వేయాలనే ప్రచారం కూడా అప్పుడే మొదలైంది. ఇక్కడ వైఎస్ కుటుంబం మధ్య ఆధిపత్య పోరాటంతో క్రాస్ ఓటింగ్ ఫలితం తప్పదని రాజకీయ విశ్లేషకుల అంచనా. ఏది ఏమైనా%ా% ఎంపీ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగటంతో.. క్రాస్ ఓటింగ్ జరిగి తీరుతుందని పొలిటికల్ అనలిస్టుల అంటున్నారు.

# పార్లమెంట్ కోసం వ్యూహాత్మక అడుగులు

హైదరాబాద్,పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ వెన్నంటి వున్న నేతలకు భరోసా ఇస్తూనే కిందిస్థాయిలో కార్యకర్తలకు కూడా భరోసా ఇస్తున్నారు. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ సమీక్షను కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో నిర్వహించడం ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. నియోజకవర్గంలోని పార్టీ నేతలంతా ఒక్క తాటిపై ఉన్నారని, పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి సమిష్టిగా కృషి చేస్తున్నారనే సంకేతాన్ని ప్రజల్లోకి పంపారు. ఈ నియోజకవర్గం నుంచి సీఎం రేవంత్‌రెడ్డి సన్నిహితుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే రాజగోపాల్‌రెడ్డి భార్య లక్ష్మి కూడా భువనగిరి టికెట్ కోసం చివరి వరకూ పోటీ పడ్డారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని నేతల మధ్య విభేదాల్లేవని చెప్పేందుకు.. సీఎం రేవంత్‌రెడ్డి ముందుగా వారి ఐక్యతపై దృష్టి సారించారు. ఇప్పటివరకు జరిగిన నిజామాబాద్, సికింద్రాబాద్, వరంగల్ నియోజకవర్గాల సమీక్షలను తన నివాసంలోనే నిర్వహించిన సీఎం.. భువనగిరి సమీక్షను మాత్రం రాజగోపాల్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేశారు. తన నివాసానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని.. రాజగోపాల్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామేలు, వేముల వీరేశం, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్య, నియోజకవర్గ ముఖ్యనాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, బాలలక్ష్మి, చనగాని దయాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులంతా సమిష్టిగా పనిచేసి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భువనగిరి ఎంపీగా గెలిపించాలని సూచించారు. బూత్ స్థాయి నుంచి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి వరకు మూడంచెల సమన్వయ కమిటీల వ్యవస్థను త్వరితగతిన ఏర్పాటు చేసుకుని సమిష్టిగా పని చేయాలన్నారు. ఇటు డీసీసీ అధ్యక్షులు, అటు మండల, బూత్ స్థాయి కమిటీనూ సమన్వయం చేసుకుని పోల్ మేనేజ్‌మెంట్ పకడ్బందీగా నిర్వహించాలంటూ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమన్వయకర్తలకు సూచించారు. ప్రతి పది బూత్‌లను కలిసి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేయాలని, వంద రోజుల్లో ప్రభుత్వ పనితీరును, రాహుల్‌గాంధీ ప్రకటించిన పాంచ్‌న్యాయ్ గ్యారెంటీలను, పార్టీ మేనిఫెస్టోను ప్రతి ఓటరు వద్దకూ వెళ్లి వివరించాలని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బూత్ కమిటీల్లో చురుకుగా పనిచేసిన వారికి గ్రామ వలంటీర్ల నియామకంలో ప్రాధాన్యం ఇస్తామని సీఎం చెప్పినట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మందికి పైగా వలంటీర్లతో వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, ఇందులో మహిళలకు ఎక్కువగా అవకాశం కల్పిస్తామని, రూ.6 వేల గౌరవ వేతనం ఇస్తామని చెప్పినట్లు సమాచారం. ఇక ఈ నెల 21న భువగిరిలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమం పెట్టుకుందామని, అక్కడే సభనూ నిర్వహిద్దామని సీఎం రేవంత్ చెప్పారు. ఈ కార్యక్రమాల్లో తాను కూడా పాల్గొంటానన్నారు. కాగా, మే నెల మొదటి వారంలో నల్లగొండ, చౌటుప్పల్ లో ఏఐసీసీ అగ్రనేత ప్రియాంకగాంధీ రోడ్‌షోలు ఉంటాయని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిబా పూలే పేరు పెట్టి ప్రజాభవన్‌గా మార్చిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామపంచాయతీలకు జూన్ నెలలో ఎన్నికలు నిర్వహించ నున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఎన్నికల్లో గట్టిగా పనిచేసిన వారికే ఇందులో ప్రాధాన్యం కల్పిస్తామని ఆశల పెట్టారు. . లోక్‌సభ ఎన్నికల్లో క్షేత్రస్థాయి నేతల పనితీరును బట్టి ఆ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసే అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఇది బాగా పనిచేస్తుందని నమ్ముతున్నారు.

# కాళేశ్వరానికి తాత్కాలిక మరమ్మత్తులు

కరీంనగర్,వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడానికి వీలుగా కాళేశ్వరం బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదల శాఖ నిర్ణయించింది. వచ్చే వర్షాకాలంలో ఉపయోగించుకునేందుకు వీలుగా మరమ్మత్తులు చేపడతారు. తరవాత డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా శాశ్వత మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటారు. ఈ మేరకు ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్ కాంట్రాక్ట్ సంస్థలకు సూచించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేసి.. వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడంపై ఈఎన్సీ ప్రాజెక్టుల ఇంజనీర్లతో సమీక్షించారు. ఇప్పటి వరకు జరిగిన అంశాలను పక్కనపెట్టి.. తాత్కాలిక మరమ్మతులు చేసి నీటిని నిల్వ చేయడంపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ప్రతిపాదించింది. అయితే తాత్కాలిక మరమ్మతుల్లో భాగంగా ఏయే పనులు చేపట్టాలి, ఏ పని ఎంత చేయాలి, ధరలు ఎంత, పనులకు డిజైన్లు ఎవరిస్తారని కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు ప్రశ్నించినట్టు తెలిసింది. మూడు బ్యారేజీలు, పంపుహౌస్‌లకు కలిపి సుమారు రూ.600 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్‌లో ఏమైనా సమస్య వస్తే చేయడం వేరని.. ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్‌కు మూడేండ్లుగా బిల్లులు చెల్లించకపోతే ఏం చేయగలమని వారు చెప్పినట్లు తెలిసింది. దీనిపై సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది. 'బ్యారేజీల పటిష్ఠానికి సంబంధించిన పరీక్షలు చేయలేదు. నీటిని పూర్తిగా తొలగించడం ఇదే మొదటిసారి. రెండు బ్యారేజీల్లో ఇసుక మేట వేసి ఉంది. బ్యారేజీలు కట్టి రిజర్వాయర్లలాగా వినియోగించడం వల్ల సమస్యలు వచ్చాయనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేసినట్టు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్‌కు షీట్ పైల్స్ వేసి గ్రౌటింగ్ చేయాలని, రాఫ్ట్ కింద గుంతలు ఏ మేరకు ఉన్నాయో నిర్ధారించుకొని చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ఇంజినీర్లు కోరినట్టు తెలిసింది. పంపుహౌస్‌లు మళ్లీ మునగకుండా ఏం చేయాలన్న దానిపైనా సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. బ్యారేజీల దిగువన నీటి వేగానికి తగ్గట్టుగా చర్యల విషయంలో డ్యాం సేఫ్టీ అథారిటీ సిఫారసుల ఆధారంగా శాస్త్రీయంగా పనులు చేపట్టాలని కొందరు సూచించినట్టు తెలిసింది. అయితే ఏయే మరమ్మతులు చేయాల్సి ఉంటుంది, ఎంత వ్యయమవుతుంది, దాన్ని ఎవరు భరించాలనేది తేలకుండా ప్రస్తుతం ముందుకెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది.

## ఎపిలో ముమ్మరంగా ఎన్నికల తనిఖీలు

అమరావతి, ఏపీలో ఎన్నికల వేళ అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఇప్పటి వరకు రూ.100 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వివిధ చెక్‌పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు సరిహద్దు ప్రాంతాలు, జిల్లా సరిహద్దుల వద్ద సోదాలను మరింత విస్తృతం చేస్తున్నామని వివరించారు. సరిహద్దు రాష్ట్రాల పోలీసు బలగాలు, ఇతర ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సమాచారాన్ని పంచుకుంటున్నట్లు తెలిపారు. అయితే, తనిఖీల్లో సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా వ్యవహరించాలని బలందాలను ఆదేశించినట్లు సీఈవో వివరించారు.

# విశాఖలో కూటమి అగచాట్లు

విశాఖ : విశాఖ జిల్లాలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అగచాట్లు పడుతోంది. అసెంబ్లీ స్థానాల్లో ఆ పార్టీల నేతల మధ్య నేటికీ అసంతృప్తులు కొనసాగుతున్నాయి. ఇవి ఆయా పార్టీల అధిష్టానాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. విశాఖ పార్లమెంటు పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. టిడిపి తరపున ఎంపి అభ్యర్థిగా శ్రీభరత్ పోటీ చేస్తున్నారు. అయితే బిజెపి నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ జివిఎల్ నరసింహారావు ఇంకా తనకు సీటు వస్తుందన్న ఆశతో ఉన్నారు. ఢిల్లీకి పలుమార్లు వెళ్లడం, విశాఖ నుంచి తన అనుచరులతో అమిత్ షా, మోడీకి లేఖలు రాయడం కొనసాగుతోంది. అధిష్టానం బుజ్జగించినా ఇప్పటికీ మెత్తపడలేదు. అసంతృప్తి గళాన్ని వినిపిస్తూ, తన అనుచరులతో నిరసనలకు దిగుతున్నారు. వైసిపి అభ్యర్థిగా మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి ఝాన్సీలక్ష్మి పార్లమెంటు బరిలో దిగారు. కాపు సామాజిక తరగతి ఓట్లు పార్లమెంటు పరిధిలో ఎక్కువగా ఉండటం, స్థానికురాలు అనే ఎత్తుగడతో ఆమె పేరును వైసిపిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు ఆమె ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్నారు.



### విశాఖ అసెంబ్లీ సీట్లలో ఇలా..

విశాఖ తూర్పు అసెంబ్లీ సెగ్మెంట్‌లో టిడిపి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుకు టికెట్ దక్కింది. వైసిపి నుంచి ఎంవివి సత్యనారాయణ పోటీ చేస్తున్నారు. ఆయన ప్రస్తుతం విశాఖ ఎంపీగా ఉన్నారు. తనకు ఎమ్మెల్యే టికెట్ ఖాయం అయినప్పటి నుంచి నుంచీ వార్డుల్లో పాదయాత్ర చేస్తూ ఎంవివి ముందుకెళ్తున్నారు. ఇక టిడిపి అభ్యర్థి వెలగపూడి ఇప్పటికే ఈ నియోజకవర్గం నుంచి మూడుసార్లు వరుసగా గెలిచారు. అయితే గతంలో ఆయనకు సహకరించిన సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు ఇటీవల వైసిపిలో చేరడం టిడిపికి ఈ సెగ్మెంట్‌లో పెద్ద ఎదురుదెబ్బే.విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా వాసుపల్లి గణేష్‌కుమార్ బరిలో ఉన్నారు. 2019 ఎన్నికల్లో టిడిపి తరపున గెలిచిన ఆయన తరువాత కాలంలో వైసిపిలోకి జంప్ అయ్యారు. ఇక్కడ నుంచి జనసేన అభ్యర్థి వంశీకృష్ణ కూటమి శ్రీనివాస్ బరిలో ఉన్నారు. ఆయన కీలక కొద్ది వరకూ వైసిపిలో నెలల క్రితం వ్యవహరించారు. తదనంతర కాలంలో పార్టీపై విమర్శలు గుప్పిస్తూ రాజీనామా సమర్పించారు. విశాఖ తూర్పు నియోజకవర్గానికి చెందిన ఆయనకు దక్షిణంలో టికెట్ ఇవ్వడం పట్ల జనసేన, టిడిపి నాయకులు గుర్రుగా ఉన్నారు. ఆయన అభ్యర్థిత్వాన్ని నిరాకరిస్తూ జనసేన శ్రేణులు నిరసనలకు దిగుతున్నాయి. అయితే టిడిపి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ సీతం సుధాకర్ వంటివారు తన గెలుపునకు కృషి చేస్తారన్న ఆశతో వంశీకృష్ణ శ్రీనివాస్ ఉన్నారు.ఉత్తరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా కెకె రాజు బరిలో ఉన్నారు. ఆయన గత ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావుపై ఓటమి చెందారు. అయినప్పటికీ ఈ ఐదేళ్లూ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు చేపడుతూ వచ్చారు. ఆయనపై కొంత సానుభూతి వ్యక్తమవుతోంది. కూటమిలో బిజెపికి ఈ సీటు దక్కింది. మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఆ పార్టీ తరపున మళ్లీ పోటీ చేస్తున్నారు. 2014లో గెలిచినప్పుడు తమను పట్టించుకోలేదంటూ ఆయనపై టిడిపి నేతలు విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. జనసేన సహకారం కూడా ఈ నియోజకవర్గంలో ఆయనకు పూర్తి స్థాయిలో దక్కడం లేదు. జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షులు వివి లక్ష్మీనారాయణ ఇక్కడ నుంచి పోటీ చేస్తున్నారు.విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో 2019లో టిడిపి నుంచి గెలిచిన పెతకంశెట్టి గణబాబు ఈసారి పోటీ చేస్తున్నారు. ఆయనపై వైసిపి అభ్యర్థిగా విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ బరిలో నిలిచారు. గణబాబుపై కొంత వ్యతిరేకత ఏర్పడింది.గాజువాక నియోజకవర్గం నుంచి టిడిపి తరపున మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పోటీ చేస్తున్నారు. ఇక్కడ వైసిపి అభ్యర్థిగా పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పోటీలో ఉన్నారు. గతంలో ఆయన అనకాపల్లి నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యారు. స్టీల్‌ప్లాంట్ విషయంలో ఆయన మెతకగానే ఉన్నారు. ఈ ప్రాంత వాణిని వినిపించలేదు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు పూనుకున్న బిజెపితో టిడిపి, జనసేన పొత్తుపెట్టుకోవడం పట్ల కూటమిపై కార్మికవర్గం, ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. టిడిపి అభ్యర్థి పల్లాకు ఇది ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. ఇక్కడ నుంచి సీపీఎం అభ్యర్థిగా ఎం జగ్గునాయుడు బరిలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో రెండు వార్డుల్లో ప్రస్తుతం సీపీఎం, సీపీఐ కార్పొరేటర్లు ఉండటం, కార్మికవర్గం పెద్ద సంఖ్యలో ఈ నియోజకవర్గంలో నివసిస్తుండటం సిపిఎంకు కలిసొచ్చే అంశం. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు నిబద్ధతతో సిపిఎం, వామపక్షాలే పోరాడుతున్నాయన్న అభిప్రాయం ఇక్కడి ప్రజల్లో ఉంది.భీమిలి అసెంబ్లీ స్థానానికి సంబంధించి టిడిపి నుంచి గంటా శ్రీనివాసరావు పోటీలో ఉన్నారు. వైసిపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు బరిలో ఉన్నారు. తొలి నుంచీ ముత్తంశెట్టి ప్రచారంలో నిలిచే గంటా బలమైన అభ్యర్థి కావడంతో వైసిపి శ్రేణుల్లో ఆందోళన.

## పూలే ఆశయ సాధన కోసం నిరంతరం కృషి

పెద్దపల్లి, మహాత్మ జ్యోతిరావు పూలేవర్ధంతి వేడుకలను పెద్దపల్లి జిల్లా మంథనిలో ఘనంగా నిర్వహించారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధుకర్ పాల్గొన్నారు.

# కర్ణాటక కమలంలో కలహాల కుంపటి



బెంగళూరు:లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కర్ణాటక బిజెపిలో కలహాల కుంపచటి రాజుకుంది. అసమ్మతులు, సహాయ నిరాకరణలు కొనసాగుతున్నాయి. వీటిని చక్కబెట్టేందుకు నేరుగా అమిత్ షా రంగంలోకి దిగినా ఆశించిన ప్రయోజనం కనిపించడం లేదు. కర్ణాటకలో 2, 3వ విడతల్లో లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. రెండో విడతకు సంబంధించి ఏప్రిల్ 26న ఎన్నికలు, మూడో విడతకు సంబంధించి మే 7న ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడ మొత్తం 28 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. రెండవ విడతలో 14, మూడో విడతలో మిగిలిన 14 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో కర్ణాటకలో బిజెపి అత్యధిక స్థానాల్లో గెలుపొందింది. 25 సీట్లలో బిజెపి విజయం సాధించింది. కాంగ్రెస్, జేడీఎస్‌లకు చెరో స్థానం దక్కింది. మాండ్య నుంచి సినీనటి సుమలత స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందింది. ఈసారి పరిస్థితులు బిజెపికి అంత అనుకూలంగా లేవన్నది స్పష్టంగా కనిపించింది. ఆరు మాసాల క్రితం 2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి సీట్లు తగ్గిపోయాయి. 104 నుంచి 66 అసెంబ్లీ స్థానాలకు బిజెపి పడిపోయింది. ఇప్పుడు జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి. దీనికితోడు ఆ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు అధికమయ్యాయి. బాహాటంగానే నాయకుల మధ్య గ్రూపు తగాదాలు నడుస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల బాధ్యతలను చూస్తున్న మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్పపైనా కొందరు సీనియర్ బిజెపి నాయకులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. కర్ణాటక బిజెపిలో కుటుంబపాలన నడుస్తోందంటూ కర్ణాటక మాజీ అధ్యక్షులు కెఎస్.ఈశ్వరప్ప. యడ్యూరప్ప జాతీయ కౌన్సిల్ సభ్యులని, ఆయన కుమారుడు బివై.విజేంద్ర ఇప్పుడు అధ్యక్షుడిగా ఉన్నారని, మరో కుమారుడు షిమోగా పార్లమెంటు సభ్యుడిగా ఉన్నారని ఈశ్వరప్ప గుర్తు చేస్తున్నారు. హావేరీ లోక్‌సభ స్థానానికి తన కుమారుడికి టికెట్టు ఆశించి భంగపడిన ఈశ్వరప్ప%ౄా% షిమోగాలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతానని హెచ్చరిస్తున్నారు. అమిత్ షాను కలిసేందుకు ఆయన ఢిల్లీకి వెళ్లి కలవకుండానే వెనక్కు వచ్చారు. ధార్వాడ్ లోక్‌సభ నియోజకవర్గంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. శిరహట్టి బాలేహొసూరు భావైక్యత పీఠానికి చెందిన ఫకీర్ దింగాళేశ్వర్ స్వామి బిజెపికి వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు. ప్రజల ఓటు బ్యాంకుగా మాత్రమే బిజెపి చూస్తోందని ఆయన లింగాయత్.గత లోక్‌సభ ఎన్నికల్లో తొమ్మిది మంది లింగాయత్‌లు ఎక్కినైనా వారిలో ఏ ఒక్కరికీ మంత్రి పదవి ఇవ్వలేదని ఆయన మండిపడుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిజెపికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన జగదీశ్ షెటర్ తిరిగి జనవరిలో బిజెపిలో చేరారు. ఆయనకు బెల్గాం టికెట్ ఇవ్వడంపై స్థానిక బిజెపి నాయకులు తీవ్ర నిరసన గళాలు వినిపిస్తున్నారు. బీదర్ లోక్‌సభ టికెట్ సిట్టింగ్ ఎంపీ దేవేంద్రప్పకు కాదని భగవంత్ ఖుబాకు ఇచ్చారు. దీన్ని ఎమ్మెల్యేలు ప్రభుచౌహాన్, శరణు సలాగర్‌లు బాహాటంగానే వ్యతి రేకిస్తున్నారు. చిత్రదుర్గ, దావరణగెరె, తుముకూరు, చిక్కబళ్లాపూర్ లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ అసమ్మతి ఉంది.

మిత్రపార్టీకి సహకారం కరువే!

లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో బిజెపి, జెడిఎస్‌లు కూటమిగా పోటీలో ఉన్నాయి. ఇక్కడ బిజెపి 25 స్థానాల్లో, జెడిఎస్ మూడు స్థానాల్లో పోటీ చేస్తున్నారు. అందులో కుమారస్వామి... మాండ్య నుంచి పోటీలో ఉన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడి నుంచి సినీనటి సుమలత స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. ఈసారి అక్కడి నుంచి పోటీ చేయడానికి ఆమె భావించారు. ఆమెను తప్పించి జెడిఎస్‌కు సీటు కేటాయించారు. కుమారస్వామి అక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. హసన్ లోక్‌సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపిగా ప్రస్తుతం హెచ్‌డి దేవేగౌడ మనవడు ఉన్నారు. వాటిని తిరిగి ఆయనకే కేటాయించారు. ఇక్కడ బిజెపి నుండి సహకారం శూన్యంగానే ప్రారంభించబడింది. ఈ ఎన్నికల్లో రేవన్నకు కాకుండా కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయస్ పటేల్‌కు సహకరించనున్నట్టు బాహాటంగానే బిజెపి మాజీ ఎమ్మెల్యే ప్రీతమ్ జి గౌడ్ సన్నిహితుడు ఉద్దూరు పురుషోత్తం ప్రకటన. జెడిఎస్‌కు కేటాయించిన కోలార్ లోక్‌సభలోనూ అంతంత మాత్రంగానే సహకారం అందుతోంది.

# వైఫల్యాలే అస్త్రాలు! ప్రచారానికి గులాబీ దళపతి రెడీ

హైదరాబాద్,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా గులాబీ దళపతి, ఉద్యమ నేత కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఎల్లుండి నుంచి జరగనున్న లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి అంతా సిద్ధం చేసుకున్నారు. తొలుత చేవెళ్ల లోక్‌సభ నుంచి ఎన్నికల ప్రచారం చేపట్టనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, ఇక వరుస సభలు, బస్సు యాత్రలు, రోడ్‌షోలతో కేసీఆర్ ప్రచారంలో దూసుకుపోనున్నట్టు తెలుస్తోంది. ఇక.. ఇప్పటికే లోక్‌సభ నియోజకవర్గాల వారీగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్య నేత హరీశ్ భేటీ నిర్వహిస్తున్నారు. అభ్యర్థులను, కేడర్‌ను ఎన్నికలకు సన్నద్ధం చేశారు. పార్టీ కేడర్‌ని అసెంబ్లీ ఓటమి నుంచి బయటపడేసి, మళ్లీ పునరుత్తేజం కల్పించేలా పర్యటనలు సాగుతున్నాయి. భారత రాష్ట్ర సమితి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యింది. అధినేత కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఇప్పటికే లోక్ సభ నియోజకవర్గాల వారీగా సమావేశాలు జరుగుతున్నాయి. ఇక.. 13వ తేదీన చేవెళ్ల బహిరంగసభ నుంచి కేసీఆర్ తన ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు పదేళ్ల తమ హయాంలో చేసిన పనులను వివరిస్తూ గులాబీ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లనుంది.లోక్ సభ ఎన్నికల వాతావారణం తెలంగాణలో రోజురోజుకూ వేడెక్కుతోంది. ఇప్పటికే పార్టీలు సమావేశాల రూపంలో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నాయి. శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలై రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి లోక్‌సభ ఎన్నికలు అత్యంత సవాల్‌గా మారాయి. అసెంబ్లీ ఓటమి నుంచి తేరుకోకముందే సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతల వలసలు ఇక్కట్లను తెచ్చిపెట్టాయి. 16 స్థానాలకు అభ్యర్థులు ఖరారు కాగా, వరంగల్ అభ్యర్థిని ఖరారు చేయాల్సి ఉంది. కడియం కావ్య అనుభవం నేపథ్యంలో అభ్యర్థి ఎంపిక విషయంలో బీఆర్ఎస్ ఆచితూచి వ్యవహరిస్తోంది. అభ్యర్థిని ప్రకటించేందుకు మరికొంత సమయం తీసుకోవచ్చని అంటున్నారు.

నియోజకవర్గాల వారీగా కేటీఆర్, హరీశ్ భేటీ

ఇప్పటికే అభ్యర్థిత్వాలు ఖరారైన నేతలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. మొదట లోక్ సభ నియోజకవర్గాల వారీగా సమావేశాలు పూర్తి చేసి ఆ తదుపరి శాసనసభ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు మెజార్టీ నియోజకవర్గాల్లో సమావేశాలు జరిగాయి. ఆ తర్వాత మండల స్థాయిలోనూ సమావేశాలు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు నియోజకవర్గాల వారీ సమావేశాలకు హాజరవుతున్నారు. నేతలు, శ్రేణులకు లోక్ సభ ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలే ప్రధాన అస్త్రం




కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా బీఆర్ఎస్ లోక్ సభ ఎన్నికల ప్రచారం చేపట్టనుంది. ఇదే సమయంలో పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్ధిని వివరించేందుకు సిద్ధమైంది. ఎండిన పంటల పరిశీలన సందర్భంగా సూర్యాపేట, సిరిసిల్లలో ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేసిన కేసీఆర్ లోక్ సభ ఎన్నికల్లో తగిన తీర్పు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దానికి కొనసాగింపుగా రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బీఆర్ఎస్ సిద్ధం చేస్తోంది.

ఎల్లుండే చేవెళ్ల సభ

13వ తేదీన చేవెళ్ల వేదికగా జరగనున్న బహిరంగసభలో కేసీఆర్ పాల్గొంటారు. 15వ తేదీన మెదక్‌లోనూ కేసీఆర్ సభ జరగనుంది. ఆ తర్వాత మిగతా నియోజకవర్గాల్లో గులాబీ దళపతి లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ దఫా ఎక్కువగా బస్సుయాత్రలు, రోడ్ షోల ద్వారా ప్రచారం నిర్వహించేందుకు కేసీఆర్ సిద్ధమయ్యారు. అన్ని నియోజకవర్గాలను చుట్టి వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్ రావు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా గులాబీ దళపతి, ఉద్యమ నేత కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఎల్లుండి నుంచి జరగనున్న లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి అంతా సిద్ధం చేసుకున్నారు. తొలుత చేవెళ్ల లోక్‌సభ నుంచి ఎన్నికల ప్రచారం చేపట్టనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, ఇక వరుస సభలు, బస్సు యాత్రలు, రోడ్‌షోలతో కేసీఆర్ ప్రచారంలో దూసుకుపోనున్నట్టు తెలుస్తోంది. ఇక.. ఇప్పటికే లోక్‌సభ నియోజకవర్గాల వారీగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్య నేత హరీశ్ భేటీ నిర్వహిస్తున్నారు. అభ్యర్థులను, కేడర్‌ను ఎన్నికలకు సన్నద్ధం చేశారు. పార్టీ కేడర్‌ని అసెంబ్లీ ఓటమి నుంచి బయటపడేసి, మళ్లీ పునరుత్తేజం కల్పించేలా పర్యటనలు సాగుతున్నాయి.

# మద్యం అక్రమ రవాణాపై నిఘా

అమరావతి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం అక్రమాన్ని నియంత్రించ ేందుకు వెబ్‌క్యాస్టింగ్, జిపిఎస్ సాంకేతికత ద్వారా నిఘా పెంచేందుకు తగు ఏర్పాట్లు చేశారు. మద్యం తయారీ సంస్థలు, మద్యం గోడౌన్లలో, ఎగ్జిట్ పాయింట్లు, మద్యం తయారీ, నిల్వ చేసేటువంటి కీలక స్థానాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా సంస్థలు, గోడౌన్‌లకు వచ్చి వెళ్లే వాహనాలు, మద్యం తరలించే వాహనాలకు జిపిఎస్ కనెక్టివిటీని ఏర్పాటు చేయాలన్నారు.

తయారీ సంస్థల నుంచి మద్యం షాపులు, బార్లు ఇతర సంస్థలకు సరఫరా చేస్తున్న వాహనాలపై జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా నిఘా ఉంచాలని. ఈ ప్రక్రియను అంతా వెబ్ క్యాస్టింగ్ ద్వారా గమనించేలా సిఐఒ కార్యాలయం, జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయాలకు అనుసంధానం చేయాలన్నారు. ఈ నెల 15న వెబ్‌క్యాస్టింగ్, జిపిఎస్ ట్రాకింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి.

రూ.100 కోట్లకు పైగా నగదు, లిక్కర్, డ్రగ్స్ జప్తు

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తరువాత రాష్ట్రంలో రూ.100 కోట్ల విలువకు పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్ ఇతర వస్తువులను జప్తు చేశామని మీనా ఒక




ప్రకటనలో పేర్కొన్నారు. షెడ్యూల్ వచ్చిన 24 గంటల్లోనే రూ.197.66 లక్షల విలువైన వస్తువులను జప్తు చేశామని. ఇప్పటి వరకు రూ.2 కోట్ల నగదు, రూ.12 కోట్లు విలువ 6,14,837.76 లీటర్ల లిక్కర్, సుమారు రూ.3 కోట్ల విలువైన 11,54,618,90 గ్రాముల ప్రెషస్ ఆస్తులు, రూ.2.42 కోట్లు విలువైన ఫ్రీ బీస్సు (ఉచితాలు), రూ.7 కోట్ల విలువైన 9,84,148 ఇతర వస్తువులను జప్తు చేశామని వివరించారు.

# నంద్యాలలో 33 ఏళ్ల వైరానికి చరమగీతం



విజయవాడ : ఏపీ ఎన్నికల్లో రాజకీయ వ్యూహాలు , ప్రతి వ్యూహాలు క్షణ క్షణం మారుతున్నాయి. ఎవరు విరోధులో.. ఎవరు హితులో అర్థం కాని సన్నివేశాలు ప్రత్యక్షమవుతున్నాయి. మరీ ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో అధికార వైసీపీని మట్టి కరిపించాలనే లక్ష్యంతో.. 33 ఏళ్ల వైరానికి తెరదించే రీతిలో పావులు కదిలాయి. అవి ఫలించాయి కూడ. మూడు దశాబ్దాల పగలు, పంతాలు పక్కన పెట్టి భూమా, ఇరిగెల వర్గాలు ఏకమయ్యాయి. ఈ రెండు వర్గాలను ఏక తాటిపైకి తీసుకు రావటానికి బైరెడ్డి రాజశేఖర రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఎన్నికల వేళ ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది.

దశాబ్దాల పంతాలకు చెక్?

కొత్తగా ఆవిర్భవించిన నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో 33 ఏళ్లుగా రాజకీయ ప్రత్యర్దులుగా వ్యూహాలు ప్రతివ్యూహాలతో పావులు కదిపారు. రెండు వర్గాలు దాడులు, ప్రతి దాడులకు దిగేవి. 1991లో ఆళ్లగడ్డ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీలో భూమా నాగిరెడ్డికి ఇరిగెల రాం పుల్లారెడ్డి వర్గం మద్దతు ప్రకటించింది. తరువాత కాలంలో విడిపోయారు. అప్పటి నుంచి ఇరిగెల రాంపుల్లారెడ్డి మూడు సార్లు భూమా కుటుంబానికి వ్యతిరేకంగా అసెంబ్లీ బరిలో నిలిచారు. గత ఎన్నికల్లో ఇరిగెల వర్గం వైసీపీ అభ్యర్ది బిజేంద్రరెడ్డికి మద్దతు ప్రకటించింది. ఆ ఎన్నికల తరువాత ఇరిగెల వర్గం గంగుల వర్గానికి దూరమైంది.

కలిశారు ఇలా..!

కొద్ది నెలల క్రితం ఇరిగెల సోదరులు పవన్ సమక్షంలో జనసేనలో చేరారు. ఆళ్లగడ్డ నుంచి పోటీ చేయాలని భావించారు. తమకు సీటు ఇవ్వాలని పవన్ ను కోరారు. అయితే, కూటమి నిర్ణయంలో భాగంగా ఆళ్లగడ్డ సీటు టీడీపీ నుంచి మాజీ మంత్రి భూమా అఖిల ప్రియకు దక్కింది. దీంతో, బైరెడ్డి రాజశేఖర రెడ్డి ఈ రెండు వర్గాలను దగ్గర చేసేందుకు పలు దఫాలు సమావేశాలు నిర్వహించారు. బైరెడ్డి రాజశేఖర రెడ్డి నివాసంలో భూమా అఖిల ప్రియ, - జనసేన నేత ఇరిగెల రాం పుల్లారెడ్డి మధ్య సయోధ్య కుదిరింది. త్వరలోనే ఈ రెండు వర్గాలకు చెందిన నేతలు ఆళ్లగడ్డలో ఉమ్మడి సమావేశం నిర్వహించి ఎన్నికల్లో విజయం దిశగా కార్యాచరణ ప్రకటించేందుకు సిద్దం అయ్యారు.

# కడప వేదికగా షర్మిల వర్సెస్ భారతి !



కడప:కడప రాజకీయం ఈసారి రంజుగా మారనుంది. వైయస్సార్ కుటుంబంలో భారీ చీలిక వచ్చిన నేపథ్యంలో ఈసారి ఎన్నికలు హీటెక్కిస్తున్నాయి. అన్నా చెల్లెళ్ల మధ్య పోరు కాస్తా ముదిరి పాకన పడి ఏపీ సీఎం వైసీపీ అధినేత జగన్ కి ఎదురుగా సొంత చెల్లెలు షర్మిల నిలబడ్డారు. ఆమె ఏకంగా కాంగ్రెస్ ఏపీ చీఫ్ గా వ్యవహరిస్తున్నారు. అంతే కాదు ఆమె కడప ఎంపీగా పోటీ చేయనున్నారు.ఆమె ఇప్పటికే కడపలో బస్సు యాత్ర చేపట్టి జగన్ మీద ఆయన ప్రభుత్వం మీద విమర్శలు గుప్పిస్తున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వాన్నే కాదు పులివెందులలో ఆయనను ఎమ్మెల్యే అభ్యర్ధిగా కూడా ఓడించాలని షర్మిల ఇస్తున్న పిలుపు రాజకీయంగా మంట పుట్టిస్తోంది. మరో వైపు చూస్తే వైఎస్ వివేకా హత్య చేసుకుని ముందుకు తెచ్చి జగన్ ప్రభుత్వాన్ని కార్నర్ చేస్తోంది షర్మిల.దాంతో వైఎస్సార్ ఫ్యామిలీ అంటే ప్రాణం పెట్టే కడప జనం ఎటూ తేల్చుకోలేక దిక్కులు చూసే పరిస్థితి ఉన్నదీ. ఈ నేపథ్యంలో ఇపుడు షర్మిలకు కానీ సునీతకు కానీ జగన్ వైపు నుంచి కౌంటర్లు అయితే పెద్దగా పడడం లేదు. జగన్ సైతం తన బస్సు యాత్రలో తన చెల్లెళ్ళు చంద్రబాబు ట్రాప్ లో పడ్డారు అని మాత్రమే అన్నారు. అంతకు మించి కామెంట్స్ చేయలేదుదీంతో కడప రాజకీయాల్లో మరీ ముఖ్యంగా కాంగ్రెస్ దూకుడుతో వైసీపీ డిఫెన్స్ లో పడిపోతోంది. ఈ లోటుని భర్తీ చేయడానికి వైసీపీలో రాజకీయ దూకుడు పెంచి క్యాడర్ లో జోష్ తీసుకుని రావడానికి వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి రంగంలోకి దిగబోతున్నారు అన్న వార్త ఇపుడు వైరల్ గా మారుతోంది. ఆమె పులివెందులలో జగన్ విజయం కోరుతూ ప్రచారం చేస్తారు అని అంటున్నారు.అంతే కాదు కడప మొత్తం మీద భారతి వైసీపీ తరఫున ప్రచారం చేస్తారు అని అంటున్నారు. అంటే కడప ఎంపీగా షర్మిల పోటీ చేస్తున్నారు ఆమెకు కౌంటర్ గా మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో భారతి ప్రచారం సాగుతుంది అన్న మాట. ఒక విధంగా అదే జరిగితే వదినా మరదళ్ళు రాజకీయంగా కడప వేదికగా ఢీ అంటే ఢీ కొడతారు అన్న మాట.ఇప్పటిదాక షర్మిల కానీ సునీత కానీ జగన్ మీద చేసిన విమర్శలకు వైసీపీ నుంచి కౌంటర్లు అయితే పెద్దగా లేవు మరి భారతి తన మరదలు ప్రశ్నలకు విమర్శలకు ధీటైన జవాబు చెబుతారా అన్నది ఆసక్తికరంగా ఉంది. మరో వైపు చూస్తే వైఎస్ జగన్ ఈ నెల 22న పులివెందుల నుంచి వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తారు అని అంటున్నారు. ఆయన బస్సు యాత్ర ఈ నెల 21తో ముగుస్తుంది అని అంటున్నారు.ఆ తరువాత ఆయన నామినేషన్ దాఖలు చేసి మరోసారి ఏపీ మొత్తాన్ని హెలికాప్టర్ ద్వారా తిరుగుతారు అని రోజుకు మూడు బహిరంగ సభలలో ప్రసంగిస్తారు అని అంటున్నారు. ఇక జగన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన దగ్గర నుంచి పులివెందులలో భారతి ప్రచార బాధ్యతలు చూస్తారు అని అంటున్నారు. ఆమె 2019 ఎన్నికల్లోనూ జగన్ తరఫున ప్రచారాన్ని చేపట్టారు.అయితే అప్పటి పరిస్థితులు వేరు. ఈసారి మాత్రం అంతా మారిపోయింది. సొంత చెల్లెలు వైరి పక్షంలో చేరి సవాల్ చేస్తున్నారు. పైగా మొదటిసారి షర్మిల ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ పడుతున్నారు. కడప గడ్డ అంటే వైఎస్సార్ కుటుంబం అడ్డాగా చెబుతారు. ఇపుడు ఆ కుటుంబం రెండుగా చీలిన వేళ జనాల మద్దతు ఎవరికి ఉంటుంది అన్నది చర్చగా ఉంది. అదే సమయంలో షర్మిల అటు వైపు ఉంటే ఇటువైపు భారతి ఉంటే ఈ ఇద్దరు నారీమణుల నడుమ రాజకీయ విమర్శలు ఏ స్థాయిలో ఉంటాయన్న చర్చ కూడా సాగుతోంది.అయితే భారతి మాత్రం విమర్శల జోలికి పోకుండా వైసీపీ ప్రభుత్వం చేపట్టిన విజయాలను ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాల గురించే జనాలలో ఎక్కువగా ప్రచారం చేస్తారు అని అంటున్నారు. అయితే తన వదిన ప్రచారం స్టార్ట్ చేస్తే ఎదురుగా నిలిస్తే షర్మిల ఊరుకుంటారా ఆమె ఆ వైపు నుంచి సవాల్ చేస్తే భారతి కచ్చితంగా జవాబు చెప్పాల్సిందే కదా అంటున్నారు. మొత్తానికి ఈసారి కడపలో వదినా మరదళ్ల సవాల్ అని అంతా అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

ఆదిలాబాద్,ఆదిలాబాద్ లోని భేలా మండలంలోని రేణిగూడ కుగ్రామంలో మట్టి త్రవ్వకాలు చేస్తున్న ఉపాధి కూలీలపై గురువారం తేనెటీగలు దాడి చేశాయి. తేనెటీగలు కుట్టడం వల్ల 17 మంది కూలీలు బాధితులయ్యారని జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ధ్రువీకరించారు.

# కొత్తగా ఓటు నమోదుకు ఈసీ అవకాశం

హైదరాబాద్,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం అని అంటారు. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి మరో నాలుగు రోజుల గడువు మాత్రమే ఉంది. సోమవారంలోగా దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం ఉంటుంది. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునేందుకుగాను ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఎన్నికల అధికారులు పట్టుదలతో ఉన్నారు. ఇందుకోసం ఇప్పటికే ఓటు హక్కుపై అవగాహనా సదస్సులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు మరింత సమయం ఇచ్చారు. లోక్ సభ ఎన్నికల తుది జాబితాను మొదట ఫిబ్రవరి 8న ప్రకటించారు. కాని ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు మరింత సమయం ఇచ్చారు అధికారులు. ఫిబ్రవరి 8 నుంచి ఈ నెల 15 వరకు దరఖాస్తు చేసుకున్న వారి పేర్లతో తుది జాబితాను ఈ నెల 25న ప్రకటించనున్నారు.

నిరంతర ప్రక్రియ..

రాష్ట్రంలో ఏప్రిల్ 15 వరకు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఈలోగా జాబితాలో ఓటు ఉందో ? లేదో ? పరిశీలించుకుని.. లేని పక్షంలో నమోదు చేసుకోవాలని సూచించింది. ఇతర ప్రాంతాల నుంచి తెలంగాణకు వచ్చిన వారు లేదా ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకోని వారు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం తెలిపింది. ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ ఏటా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు నెల ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చునని ఎన్నికల సంఘం ప్రకటించి ఎప్పటికప్పుడు జాబితాలు వెలువరిస్తోంది.

మార్పులు చేర్పులు చేసుకోవచ్చు..

2006 మార్చి 31లోగా పుట్టిన వారు తమ పేరును ఓటర్ జాబితాలో నమోదు చేసుకునేందుకు ఫాం -6లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఫాంతోపాటు వయస్సు ధృవీకరణ పత్రం, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జతచేసి బూత్ లెవల్ ఆఫీసర్ కు అందించాల్సి ఉంటుంది. ఓటరు జాబితాలో పేరు గల్లంతైన వారు ఈ ఫాం 6



ద్వారా మరోసారి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. తాజాగా జాబితాను ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించింది. అందులో పేరు లేనివారు కొత్తగా నమోదు చేసుకోవాలనుకునే వారు ఫారం-8 దరఖాస్తును ఆన్‌లైన్‌లో లేదా నియోజకవర్గ ఎన్నికల అధికారి, సహాయ ఎన్నికల అధికారి లేదా పోలింగ్ కేంద్రం అధికారికి ప్రత్యక్షంగానైనా అందజేయవచ్చు. మార్పుచేర్పులకూ అవకాశం ఉంటుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# మద్యంతోనే జగన్ దోపిడీ: బోండా

అమరావతి: మద్య నిషేధంపై సీఎం జగన్ హామీ ఇచ్చి అదే మద్యంపై రూ.లక్ష కోట్లు సంపాదించారని టిడిపి నేత బొండా ఉమా విమర్శించారు. ఎన్టీఆర్ భవన్‌లో బిజెపి నేత లంకా దినకర్, జనసేన నేత గాదె వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మద్యం, గంజాయి రెండూ ఆయనకు ఆదాయ వనరులని విమర్శించారు. తప్పులు చేసిన అధికారులు కోర్టుల్లో నిలబడక తప్పదని హెచ్చరించారు. ద్యంపై జగన్‌కు ఆదాయం కిక్కు. పేదల ప్రాణాలకు ముప్పు ఉందని బిజెపి నేత లంకా దినకర్ అన్నారు. మద్యంలో రూ.లక్షల కోట్లు దోచేసి సూట్‌కేసు కంపెనీలకు తరలించారని ఆరోపించారు. మేనిఫెస్టోను జగన్ తుంగలో తొక్కారని జనసేన నేత గాదె వెంకటేశ్వరరావు అన్నారు. మద్య నియంత్రణను తమ కూటమి సాధ్యం చేసి చూపిస్తుందని చెప్పారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com